
**మార్చి 2013**
**సంపుటి 6**
**సంచిక 11**



**ఎడిటర్ & పబ్లిషర్**
**సందిరెడ్డి కొండలరావు**
**కాకానిపాలెం, అద్దంకి.**

Edited & Published and owned by
**S. Kondala Rao**
**Akhil Publications**
Kakanipalem, ADDANKI
Ph : 08593-223862
Cell : 98485 59566
e-mail : gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com

and Printed at
**Saswitha Graphics**
Addanki

Layout & Design
Real image
Ongole
Mobile : 99485 17418

# గుండ్లకమ్మ

**సామాజిక రాజకీయ మాస పత్రిక**

## విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | తాత్త్విక పరిణతికి ప్రతిరూపం రమాదేవి నిజరూపం | 2 |
| 2. | జ్ఞాన విజ్ఞాన యోగిని – శ్రీ రమాదేవి | 10 |
| 3. | చిరస్మరణీయులు చెంచురామయ్యగారు | 17 |
| 4. | త్యాగేనైకే అమృతత్వమానశు: | 25 |



కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవిగారి
పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....
వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని
తెలియజేస్తూ.....

**సందిరెడ్డి కొండలరావు,** ఎడిటర్

Owner, Published and edited by S. Kondala Rao published from Kakanipalem, Addanki - 523 201
and Printed at Saswitha Graphics, Opp. Rama Takies Street, Addanki. Editor S. Kondala Rao

# తాత్త్విక పరిణతికి ప్రతిరూపం
# శ్రీమతి దగ్గుబాటి రమాదేవిగారి నిజరూపం

డా॥ తాళ్లూరి ఆంజనేయులు
కారంచేడు



న గృహం గృహమిత్యాహుః
గృహిణీ గృహముచ్యతే

అని భారతీయ సూత్రకర్తలు గృహిణీ ధర్మాన్ని లేదా లక్షణాన్ని సర్థాలంగా నిర్వచించారు. ఇది లాక్షణికమైన నిర్వచనం. ఇలాంటిదే గురజాడ చెప్పిన "దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్" అన్న వాక్యం గూడ అంటే మనం ఒక దేశాన్ని గూర్చి మాట్లాడుతున్నాము అంటే దానర్థం ఆ దేశ ప్రజల గురించి మాత్రమే అని అర్థం చేసుకోవాలి అన్నది గురజాడవారి అభిప్రాయం. అలాగే గృహం అంటే దానర్థం ఇటుకలు, సున్నం మొదలైన మూలపదార్థాలతో కట్టబడింది అని కాదు అందులో నివసిస్తూ ఆ ఇంటిని స్వర్గధామంగా తీర్చిదిద్దుతున్న లేదా దిద్దవలసిన బాధ్యతగల ఇల్లాలు అని మాత్రమే అర్థం చేసుకోవాలి అని ఆర్షధర్మవేత్తల ఉద్దేశం. ఈ అభిప్రాయంతోటే మన పెద్దలు ఇంటిని చూసి ఇల్లాలితత్త్వం తెలుసుకోవచ్చు అని అనివుంటారు. అంటే ఇంటికి ఇల్లాలికి అంతగా విడదీయరాని/ లేని అవినాభావ సంబంధం ఉన్నది అనేది ఈ దేశంలో అనాదిగా వస్తున్న ప్రగాఢ విశ్వాసం అని పై వాక్యాన్ని బట్టి ప్రతిఒక్కరూ భావించవచ్చు. ఒక ఇంటి యజమాని వ్యక్తిత్వం, అలాగే ఆ ఇంటిలోని సంతానం భవిష్యత్తు, ప్రవర్తన తీరు మొదలైన అంశాలన్ని ఆ ఇంటి యజమానురాలు లేదా ఇల్లాలి పద్ధతిని బట్టే ఆధారపడి వుంటాయి అన్నది పై ఆర్షధర్మ సూత్రంలోని పరమార్థం. అందుకే పెద్దలు **"సహస్రంతు పిత్రాన్ మాతా గౌరవేణాతిరిచ్యతే"** (ఒక తల్లి వెయ్యిమంది తండ్రులకంటే గొప్పది) అని మాతృస్థానాన్ని గౌరవించిఉంటారు. ఇలాంటి ఆలోచనలతోనే "ఇంటికి దీపం ఇల్లాలే", అని (చిత్రం అర్ధాంగి. హీరో నాగేశ్వరరావు) "సుఖాలపంటకు జీవం ఇల్లాలే" అని, ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి ఇల్లాలే ఈ జగతికి జీవనజ్యోతి" (చిత్రం దేవత, హీరో రామారావు) అనే రీతిలో తెలుగు సినీకవులు తమ రచనలద్వారా సమాజంలో గృహిణీ స్థానాన్ని భారతీయ తాత్త్విక నేపథ్యంలో ప్రబోధించారు.

ఒక కుటుంబం నుంచి ఒక మంచి వ్యక్తి వచ్చినా, చెడువ్యక్తి వచ్చినా దానికి పూర్తి బాధ్యత మొదటగా తల్లిదే అవుతుంది. తర్వాత బాధ్యత తండ్రిది. ఆ కోణంలో ఆలోచించి చూస్తే గతకాలపు శివాజీలాంటి ప్రముఖుల నుండి వర్తమానపు రాజకీయ, క్రీడా, సినీ రంగ ప్రముఖుల వ్యక్తి గత ఔన్నత్యాలకు కారకులుగా వాళ్ల మాతృమూర్తులనే భావించి తీరాలి.

అందుకే ఎటువంటి రాజకీయ అవినీతి ఆరోపణలకు గురికాకుండా దాదాపు 30 సం॥ల స్వచ్ఛమైన రాజకీయ జీవితాన్ని ఎటువంటి ఓటమి అన్నది ఎరుగకుండా కొనసాగిస్తున్న ఆప్తమిత్రులు డా॥ దగ్గుబాటి వేంకటేశ్వరరావు గారి విజయానికి కారకురాలిగా వారి మాతృమూర్తి కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారిని పేర్కొనక తప్పదు. ఎందుకంటే ఒక పురుషుడి విజయానికి ప్రధానకారణం ఏ మనిషి జీవితంలో అయినా 'స్త్రీయే' అయివుంటుంది. అన్నది సాధారణ సత్యం. అయితే ఆ స్త్రీ మొదటగా తల్లి అవుతుంది.

తర్వాత మాత్రమే భార్య లేదా ఇతరులు అవుతారు. ఎందుకంటే వివాహం అయ్యేవరకు పురుషుడు తల్లి ఆలోచనల పరిధిలోనే ఉంటాడు. వివాహం అయ్యాక భార్య ఆలోచనా ప్రభావానికి గురౌతాడు. ఇది సాధారణ సత్యం. కాకుంటే కొందరి విషయాల్లో మాత్రం మినహాయింపు వుంటుంది. ఎందుకంటే వివాహం అయ్యాక కూడా పూర్తిగా తల్లి ప్రభావంతోనే జీవితం కొనసాగించేవారు కూడా కొందరుంటారు. వాళ్లనే లోకంలో తల్లిచాటు బిడ్డలు అని అంటారు. ఇక మా డాక్టరు గారి విషయానికి వస్తే వారు స్వభావరీత్యా నాకు తెలిసినంతలో ఎక్కువ భాగం తల్లి ప్రభావంతోనే ఎదిగిన వ్యక్తిగా ఈ స్థాయికి రాగలిగారని అనుకుంటున్నాను. ఎందుకంటే స్కూలు విద్య స్థాయిలో డాక్టరు గారి సహాధ్యాయినైన నేను వారి స్వభావాన్ని బాగా తెలిసిన వాణ్ణి. తర్వాత నేను, డాక్టరు గారు భిన్నమార్గాల్లో పై చదువుల కెళ్లి, భిన్న వృత్తుల్లో భిన్న ప్రాంతాల్లో స్థిరపడ్డాక అడపాదడపా నేను కారంచేడు వచ్చినప్పుడు వాళ్ల ఇంటికి వెళ్ళినప్పుడు వారి అమ్మగారి తత్వాన్ని కొంతకాలం క్రితం వరకు అంటే 2003 వ సం॥ వరకు కొంతమాత్రమే తెలుసుకోగలిగాను.

అప్పటికి శ్రీమతి రమాదేవిగారు అణువణువునా ఆభిజాత్యం అవధులు దాటిన స్థాయిలో ఉన్న మనిషి. 2003 అనగా మా డాక్టరు గారు తన రాజకీయ ప్రస్థానంలో దురదృష్టవశాత్తు కొన్ని తప్పటడుగులు వేసి దైవికంగా కాంగ్రెస్‌పార్టీలో చేరిన కాలం నుండి మా డాక్టరు గారితో పాటు మా చిన్నమ్మ, వారి అత్తగారు రమాదేవిగారితో నాకు సాన్నిహిత్యం పెరిగింది. ఉద్యోగం తిమ్మసముద్రంలో చేస్తున్నా



డాక్టరు గారు సతీసమేతంగా లేదా ఒంటరిగా కారంచేదు వచ్చినప్పుడల్లా ఎక్కువ పర్యాయాలు నేను కూడా వారిని కలవడానికి కారంచేదు వచ్చేవాణ్ణి.

ఆ సమయంలో డాక్టరుగారు, మా చిన్నమ్మ సందర్శకుల సమస్యల పరిష్కారంలో నిమగ్నం అయి వున్నప్పుడు నేను వారి ఇంటి వెనుక వారి అమ్మగారు పేపరు చదువుతూ ఉన్నప్పుడు లేదా విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు ఆయా విషయాల మీద ప్రస్తావన జరిగేది. అది రాజకీయాలు కావచ్చు లేదా ఆధ్యాత్మిక విషయాలు కావచ్చు. లేదా కుటుంబ విషయాలు కావచ్చు. కాని ఒక్కటి మాత్రం నిజం. రమాదేవిగారిని అత్యంత సన్నిహితంగా గమనించినవారు మాత్రం ఆమెను గూర్చి ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా అంచనా వేసుకునే అవకాశం ఉంటుంది. ఆదికవి నన్నయ తన మహాభారతంలో "ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రం బని, అధ్యాత్మవిదులు అధ్యాత్మంబని

కొనియాడ... అని చెప్పినట్లు శ్రీమతి రమాదేవిగారు ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా కనిపిస్తారని నాకున్న ఈ పదేళ్ల సాన్నిహిత్యంలో అర్థమయింది. భిన్నవృత్తుల్లో స్థిరపడి ఆమెతో అప్పుడప్పుడూ మాట్లాడినవారు ఎవరైనా నా అభిప్రాయంతో ఏకీభవిస్తారని అనుకుం టున్నాను.



ఉదాహరణకు మా డాక్టరు గారిని ఆయా పనుల మీద లేదా యాదృచ్ఛికం గా కలవడానికి వచ్చిన సందర్భకు లలో ప్రముఖులను రమాదేవిగారితో మాట్లాడిన వారిని అడిగితే వారే ఇందులోని వాస్తవాన్ని అంగీకరిస్తారు. కారంచేడు ఆశ్రమంలో ఉన్న స్వాములవారిని అడిగితే రమాదేవిగారి ఆధ్యాత్మిక గాంభీర్యం ప్రకటితమౌతుంది. రాజకీయ ప్రముఖులను అడిగితే దేశరాజకీయాల్లో రమాదేవి గారికున్న అవగాహన ప్రస్ఫుటమవుతుంది. సన్నిహితంగా ఉండే బంధు, మిత్రులైన స్త్రీ, పురుషులను కదిలిస్తే ఆమె ఆభిజాత్యం ప్రకటితమౌతుంది. ఇక నాలాంటి అత్యంత సన్నిహితంగా గత పదేళ్ళ నుంచి అప్పుడప్పుడూ దూషణ భూషణ తిరస్కారాలకు గురైన కుటుంబసన్నిహితుణ్ణి అడిగితే రమాదేవి గారి "విజ్ఞాన సర్వస్వ భాండాగారం నోరు విప్పుతుంది. ఒక్క మాటలో చెప్పాలి అంటే ఆమె "అన్నీ". అంటే ఒక ఆభిజాత్యమున్న ఇంటికోడలు, లేదా అత్తగారు, అలాగే బంగారం లాంటి కుటుంబ బాధ్యత తెలిసిన బిడ్డల్ని లోకానికందించిన ఉత్తమ మాతృమూర్తి. తన ఆభిజాత్యంతో భర్త వ్యాంం దాతనానికి మెరుగులు దిద్దిన ఉత్తమ ఇల్లాలు. అలాగే వగవాడికి కూడా రాకూడని పలు బాధలు వచ్చినా పంటి బిగువున ఆ బాధల్ని రెండున్నర దశాబ్దాలుగా భరిస్తూ క్షమకు మారుపేరుగా నిలిచిన ధరిత్రీ స్వరూపం. (క్షమయా ధరిత్రీ) నూనూగు మీసాల నూత్న యౌవనంలో నిండు ప్రాణాల్ని వాహన ప్రమాదంలో పోగొట్టు కున్న చిన్న బిడ్డ చి॥ నీలమోహన్ ఎడబాటు తో తలపండిన వయసులో తలపండిన తాత్త్విక స్వాములకు జీవితాన్ని గూర్చి హితబోధచెయ్యగలస్థాయికి ఎదిగిన పరిణత వేదాంతిగా ఆ మహనీయు రాలు దర్శనమిస్తుంది. మహాకవి షేక్స్పియర్ చెప్పినట్లు "నా హృదయంలో లేనిది నా నాలుక మాట్లాడదు".

అలాగే కారంచేడు గ్రామ ప్రజలంద రికీ ముఖ్యంగా యజ్ఞశాలపేట వాసులకు రమాదేవి గారితో నాకున్న అత్యంత సాన్నిహిత్యం గూర్చి తెలుసు. నాకున్న కొద్దిపాటి ఆధ్యాత్మిక, తాత్త్విక, రాజకీయ, సాహిత్య నేపథ్యంతో చెబుతున్న నిండు నిజాలు ఈ వాక్యాలు. ఆమె డిగ్రీలు పుచ్చుకోని సరస్వతీ స్వరూపం. పేరుకు తగ్గట్లే మూర్తీభవించిన లక్ష్మికి ప్రతిరూపం. లోకంలో అత్తాకోడళ్లకు ఎప్పుడూ ఎక్కడైనా గొడవలే. లక్ష్మికి సరస్వతి కోడలు. ఎప్పుడూ పడదు. కాని రమాదేవిగారి విషయంలో అత్తాకోడళ్ల అన్యోన్యత అవిభాజ్యం. ముఖంలో సరస్వతి, రూపంలో లక్ష్మిని ఏకం చేసిన అపురూప స్త్రీమూర్తి ఆమె. నిజజీవితంలోను తనకు పోటీగా బంగారం లాంటి మా చిన్నమ్మలాంటి మరో లక్ష్మీసరస్వతుల అపురూపకలయికను కోడలి రూపంలో పొందగలిగిన ధన్యురాలు శ్రీమతి రమాదేవి గారు. అలాగే చిన్నమ్మ కూడా. ఎందుకంటే చాలా మందికి తెలుసు కొన్ని పెద్ద కుటుంబాలలో డబ్బు అధికంగా ఉంటుంది. చదువు తక్కువగా ఉంటుంది. కాని రెండూ అధికంగా ఉన్న అత్తగారిని పొందడం, అడపాదడపా స్త్రీ జనసాధారణమైన అపోహలు, అభిప్రాయబేధాలు ఉన్నా వయసుతో పాటు మానసిక పరిణతిని గూడ పొంది "'మా చిన్నమ్మ బంగారం' ఎంత ఓర్పో నా కోడలికి" అని నిండు మనసుతో ప్రశంసించగలిగే జ్ఞాన పరిణత స్త్రీ రూపాన్ని అత్తగా కలిగియుండి ఆమె శుశ్రూష చేసుకోవడం అందరూ పొందే భాగ్యం కాదు. అది ఒక్క మా చిన్నమ్మకే దక్కింది. ఇది పచ్చి నిజం. రమాదేవి గారు గత రెండు మూడు సంవత్సరాలుగా అనారోగ్యం పాలయి భరించరాని బాధలు పడుతున్నా శారీరక బాధలు లెక్క చేసేది కాదు.

తాత్త్విక ధోరణితో నాకు మృత్యు భయంలేదు. ఎందుకంటే శరీరానికి చావు తప్ప ఆత్మకు లేదు. అన్న గీతా సారాంశాన్ని నాతో వల్లెవేసేది. దశోపనిషత్తుల సారాంశాన్ని గురుమూర్తిలా నన్నొక విద్యార్థిని చేసి బోధించేది. అంతలోతైన విషయాలు మీకెలా తెలుసమ్మా అన్నా, లేక బాబుకి ఇంతమంచి లక్షణాలు ఎలా వచ్చాయి అమ్మా అన్నా, లేదా చిన్నమ్మ గొప్పతనానికి కారణమేమిటమ్మా అన్నా అన్నింటికీ కారణంగా నేను, నా బిడ్డ, నా పుట్టింటి వాతావరణం. మా ఆలోచనా విధానం అని ఆభిజాత్యాన్ని విశ్వనాథవారి స్థాయిలో 'ధిషణాహంకారంలా ప్రదర్శించడానికి వెనుకాడని వ్యక్తిత్వం రమాదేవి గారిది. ఇందులో ఏ మాత్రం అసత్యం లేదు. దానికి నేనే సాక్షిని.



'అన్న దానాత్పరం నాస్తి' అని పెద్దలంటారు. అంటే అన్నదానం కంటే గొప్పటి మరొకటి లేదు అని అర్థం. ఈ విషయాన్ని అన్నపూర్ణ లేదా అక్షయపాత్రలాంటి రమాదేవి గారు ఆచరణలో నిరూపించుకున్నారు అని ఆమెతో నాకున్న నా ఈ పదేళ్ల సాన్నిహిత్యంతో చెప్పగలను. డాక్టరుగారు కారంచేడు వచ్చినప్పుడు సందర్శకులు ఎవరూ ఆకలితో తిరిగి వెళ్ళకూడదు. అల్లసాని పెద్దన మనుచరిత్రలో "వండనలయదు వేవురు వచ్చిరేని....... అని చెప్పినట్లు ఎంతమందికైన ఎంత సమయమైన టిఫిన్ లేదా భోజన రూపంలో అందించి వారి ఆకలి తీర్చిన అక్షయపాత్ర లేదా అన్నపూర్ణ శ్రీమతి రమాదేవి గారు. ఇలాంటి విషయాలను నేను ప్రస్తావించినప్పుడు ఆమె నాతో ఒకటే అనేది ఆంజనేయులూ! ఎవరికైనా 10 కోట్లు ఇస్తే ఆ వ్యక్తి మరోకోటి కావాలంటాడు. చదువు కొంత చెబితే ఇంకా చెప్పమంటాడు. కానీ నీవు ఎవరికైనా అన్నం పెట్టు పొట్టపట్టినవరకే తింటాడు తప్ప ఇంకా కావాలి అనడు. ఎందుకంటే ఆకలి తీరాక అన్నం అవసరం ఉండదు. అందుకే అన్నదానం అన్ని దానాల్లోకి గొప్పది అంటారు పెద్దలు. దీనికి చక్కగా ఆచరణాత్మక నిర్వచనం చెప్పిన ఉన్నతమూర్తిమత్త్వం రమాదేవిగారిది. ఈ సందర్భంలో అప్రస్తుతం కాదనుకుంటూ రమాదేవిగారు తను నమ్మితే నాలాంటి ఎంతటి చిన్న వారికైనా ఎంతటి పెద్దస్థానం ఇస్తారో చెబుతాను. మాది కారంచేడు. నేను డాక్టరు గారితో కలిసి హైస్కూల్ విద్య పూర్తి చేశాను. అంతవరకే మా స్నేహం. అయితే ఆ తర్వాతి కాలంలో ఎప్పుడూ వారి మీద అభిమానంతో మాత్రమే అప్పటికే ఉద్యోగంలో స్థిరపడ్డ నేను నిస్వార్థంగా వారి శ్రేయస్సు కోరుకుంటూ అధికారంతో ప్రమేయం లేకుండా వారిని కష్టకాలంలోను ఏనాడు విడిచిపెట్టలేదు. నిజం చెప్పాలంటే రమాదేవి గారి కంటె కూడా చెంచురామయ్య గారి దగ్గరే నాకు చనువు ఉండేది. అయినప్పటికీ డాక్టరు గారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గమనించిన రమాదేవిగారు 2003 నుంచి నన్ను ఆత్మీయంగానే ఆదరించేది. కానీ ఒక సందర్భంలో అకారణంగానే ఎవరో నా గురించి ఏమి చెప్పారో ఏమో కానీ కొంతకాలం నిరాదరణతో చూశారు. కనీసం పలకరించడానికి కూడా ఇష్టపడేవారు కాదు. అది ఎంతోకాలం నిలవలేదు. నిజం నిలకడమీద తెలుస్తుంది అని మన పెద్దలంటారు. మా డాక్టరుగారు, చిన్నమ్మ నా మీద చూపిస్తున్న అభిమానాన్ని గుర్తించో ఏమో తన మనసు మార్చుకున్నారు. నన్ను వాళ్ల కుటుంబ శ్రేయోభిలాషిగా భావించో ఏమో ఒక సందర్భంలో ఒక్కటే అన్నారు. ఆంజనేయులూ! నీవు ఎప్పుడు వచ్చినా బాబు వున్నప్పుడు బాబుతో పాటే టిఫిన్, భోజనం ఇక్కడే చెయ్యి అన్నారు. వద్దమా అమ్మగారిల్లు, అత్తగారిల్లు ఊళ్లో ఉండగా అది మంచిది కాదు అన్నా ఒప్పుకోలేదు. అంత ఆత్మీయతను నా మీద చివరి నిమిషం వరకు చూపించారు. నేను తిరుపతికి ఉద్యోగరీత్యా వెళ్లినా, డాక్టరు గారు కారంచేడులో వారంరోజులుంటే నేను తప్పకుండా వస్తాను అని ఎదురుచూసేది. నా మీద మరో మాతృమూర్తిలాంటి రమాదేవి గారు అంతటి ఆత్మీయత ప్రదర్శించారు. కూడు పెట్టిన చేతిని, నీడనిచ్చిన చెట్టుని మరచిపోవడం లేదా వాటికి హాని తలపెట్టడం లాంటి పాపం మరొకటి లేదు. అందుకే అమ్మలాంటి రమాదేవిగారిని తలుచుకుంటూ ఈ కృతజ్ఞతాక్షర శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను.

**"కృతఘ్నే నాస్తి నిష్కృతిః"**

(వాల్మీకి రామాయణం)

**(చేసిన మేలు మరచిపోయేవాడికి ఎటువంటి ప్రాయశ్చితం లేదు).**

*******

# శ్రద్ధాంజలి



జననం : 1928

మరణం : 26-03-2013

## కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారు

(W/o కీ॥శే॥ శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య గారు)

**పూజ్యులైన మీ మరణం మాకు తీరనిలోటు. దివికేగిన మీ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ....**

పెద్దకర్మ
ది. 5-4-2013, శుక్రవారం నాడు
కారంచేడులోని మా స్వగృహమునందు

డా॥ దగ్గుబాటి వెంకటేశ్వరరావు
శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారు**

కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

---

## సందిరెడ్డి శ్రీనివాసరావు

మాజి జడ్.పి.టి.సి., అద్దంకి.

---

## సందిరెడ్డి రమేష్

అధ్యక్షులు - పి.ఏ.సి.యస్., నాగులపాడు

---

## సందిరెడ్డి కొండలరావు

ఎడిటర్ - గుండ్లకమ్మ మాస ప్రతిక, అద్దంకి.

# శ్రద్ధాంజలి



కీ॥శే॥ శ్రీమతి **దగ్గుబాటి రమాదేవి** గారు

కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

---

# డి.వి. కమ్యూనికేషన్స్

ప్రకాశం జిల్లా జెమిని ఛానల్స్ డిస్ట్రిబ్యూటర్స్
**డా॥ బి. శ్యాంసుందర్**, మాజీ సర్పంచ్, ఇంకొల్లు.
**చిగురుపాటి శ్రీనివాసరావు**

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారు**

అతిధి మర్యాదలలో అన్నపూర్ణ, ఆత్మీయ భూషణంలో పరిపూర్ణ
అమరలోకానికి చేరిన సంపూర్ణ, కీ॥శే॥ దగ్గుబాటి రమాదేవి గారి
ఆత్మశాంతికై నిండు మనస్సుతో
భగవంతుని ప్రార్ధిస్తూ....

---

**పోలూరి శివారెడ్డి,**

ఛైర్మన్, వ్యవసాయ మార్కెట్ కమిటి, పర్చూరు.

**నల్లాని రామకృష్ణ**

చీరాల.


# జ్ఞానవిజ్ఞానయోగిని - శ్రీ రమాదేవి

"బోద్ధారోమత్సరగ్రస్తాః ప్రభవః స్మయధూషితాః"।
"అచోధోపహతాశ్చాన్నే - జీర్ణమంజ్ఞే సుభాషితమ్" ॥

"హృదయంలోని మంచిమాటను చెప్పుకుందామంటే బాగా తెలిసినవారు అసూయాగ్రస్తులై మంచిని మంచిగా ఒప్పుకోరు, చెప్పుకోరు ప్రభువులన్నానో "అవినయుమపనయువిష్ణో" అన్నట్లు వినదగినమాటే అయినా అవినయసంపన్నులుగాక వినరు, వినిపించుకోరు. పోతే జ్ఞానహీనులైన సామాన్యజనుల విషయము - వారికి వినునంతటియోగ్యతయే లేదు. ఇంకెవరికి చెప్పాలి? అంతరంగంలోని మాట ఆంతర్యములోనే అంతరించిపోయింది. బయటకి రావటానికి భయపడుతుంది. అయినా గట్టిగా ప్రయత్నిస్తానంటూ పలికిన భర్తృహరి సుభాషితాన్ని స్మరిస్తూ

"యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" స్త్రీలు ఎక్కడైతే పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారు.

భారతీయ ఆదర్శనారీమణి స్వర్గీయ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారితో నాకున్న చిరపరిచిత మధురస్మృతులను పదిమందికి పంచిపెట్టే సదవకాశాన్ని, అదృష్టాన్ని శ్రీయుత గుండ్లకమ్మ పత్రికా ఎడిటర్ కొండలరావు గారి ద్వారా అనుగ్రహించిన జగన్నాథుడైన భగవంతుని మనసారా స్మరిస్తూ -



**ప్రణవానందగిరి స్వామి వారు**
శ్రీ వశిష్ఠ హరేరామ జపయజ్ఞ ఆశ్రమం
కారంచేడు

దివంగత శ్రీ రమాదేవిగారు తమ స్వల్ప జీవితకాలములోనే జ్ఞాన, విజ్ఞాన యోగినిగా రాణించారు. కారణం పురాకృత పుణ్య విశేషంతో బాల్యంలోనే శ్రీ వ్యాసాశ్రమ సంస్థాపకులు మహర్షి సద్గురు శ్రీ మలయాళ





స్వామివారి శ్రీముఖతః బ్రహ్మోపదేశమును పొందుటయే. 1980 జనవరి ప్రారంభం నుండి 2013 మార్చి 13వ తేదీవరకు పూజ్య శ్రీరమాదేవిగారితో నాకున్న సన్నిహిత పరిచయముతో వ్రాస్తున్న వాస్తవాలు. కస్తూరి అనేది ఒక దివ్యపరిమళ సుగంధద్రవ్యము. దానిని దాచిపెట్టాలంటే మన తరంగాదు. మన తాతముత్తాతల తరం కాదు. దాని సుగంధం, దశదిశలు గుభాళిస్తుంది. అట్లే శ్రీ దగ్గుబాటి రమాదేవి గారి కుటుంబ వ్యవస్థ దివ్యంగా, భవ్యంగా, మహోన్నతంగా నడుస్తున్నది. నడుస్తుంది గూడా. శ్రీ రమాదేవి గారి వివాహసందర్భమున ఏలూరు పట్టణమంతా నేతి సువాసనలే నంటూ, మల్లెపూల, చందన, అగరొత్తుల పరిమళాలేనంటూ చూచిన వారందరూ చెప్పుకొచ్చారు. కారంచేడులో గూడా అదే విషయం చెప్పుకున్నారు. శ్రీ రమాదేవి గారు పుట్టినింటికి వన్నె తెచ్చారు. మెట్టినింటికి కీర్తి తెచ్చారు. బ్రహ్మభూత శ్రీ రమాదేవిగారు తన భర్తను, కుమారులను, కూతుళ్లను జ్ఞానమార్గంలో నడిపించిన, దివ్యదేవత.

**"ఉప్పుకప్పురంబు నొక్కపోలికనుండు**
**చూడ జూడ రుచుల జాడవేరు**
**పురుషులందు పుణ్యపురుషులు వేరయా!**
విశ్వదాభిరామ వినురవేమ॥ అని
మహాయోగి వేమన మాట.

ఇక్కడ పురుషులు అంటే మనం చెప్పుకోనే గడ్డాలు, మీసాలు గలిగిన పురుషుల మాటకాదు. మానవమాత్రులని, జీవులని తాత్పర్యము. ఉప్పు, కర్పూరము చూడటానికి రెండూ ఒకే విధంగా తెల్లగా మెరుస్తూ ఉంటవి. ఉప్పు పప్పులోకి పచ్చళ్లలోకి పనికివస్తుంది. ఉప్పగా ఉంటుంది. కర్పూరంతో భగవంతునికి హారతిస్తారు. యజ్ఞగుండాలు కర్పూరంతో వెలిగిస్తారు. ఆయుర్వేద ఔషధాల్లో కర్పూరం ఎక్కువగా వినియోగిస్తారు. అదే విధంగా మనుష్యులందరు స్త్రీలకు, స్త్రీలు, పురుషులకు పురుషులు చూడటానికి ఒకేవిధంగా కనిపిస్తారు. మనుజుల్లో మాననీయులు, మహనీయులునైన మనీషులు, పుణ్యజీవులు రత్నాలలాంటి వారు వేరుగానే ఉంటారు. వారి జీవిత విధానమే వేరు. అంతరసౌందర్యస్వభావ, ప్రభావ, సౌభాగ్యాలు విలక్షణంగా ఉంటాయి. ఇందుకు సరియైన నిదర్శనము. స్వర్గీయ శ్రీ దగ్గుబాటి రమాదేవి గారి మహోన్నత జీవితవైభవమే. శ్రీ రమాదేవి గారు సర్వసాధారణ స్త్రీ మూర్తిగానే అందరికి అగుపించారు. కారంచేడు గ్రామములో ఒక విలక్షణ విశిష్ట మహావ్యక్తిగా, జ్ఞాన విజ్ఞానయోగినిగా శ్రీ రమాదేవి గారిని నేను దర్శించగలిగాను. సిద్ధపురుషుడైన సద్గురువు అను గ్రహాన్ని బాల్యంలోనే పొందగలిగారు. బ్రహ్మీభూత శ్రీ మలయాళసద్గురు దేవుని ఆదేశం మేరకు 32 వేల శ్లోకాలతో కూడిన శ్రీ యోగవాసిష్టమను వేదాంత ప్రకరణ గ్రంథాన్ని శ్రద్ధగా అధ్యయనం చేశారు. ఉపనిషత్తులు, వేదాంత సిద్ధాంత పరాకాష్ట నొందిన అష్టావక్రగీత, అరవిందునిసాహిత్యం, జిడ్డు కృష్ణమూర్తి రచనలు, శ్రీమద్రామాయణ, భారత, భాగవతాదులు, ఇలా ఎన్నని చెప్పగలం. అమ్మగారు చదువని ఆధ్యాత్మిక గ్రంథమంటూ లేదని చెబితే అతిశయోక్తికాదు. పరమార్థ విషయంలో స్పష్టమైన అవగాహన కలిగినవారు. గొప్ప వితరణశీలి. కారంచేడు ఆశ్రమములో ఏ విశేష కార్యక్రమాలు జరిగినా మొదట అభయహస్తము అమ్మగారిదే. ఎన్నో పర్యాయములు ఆశ్రమానికి విచ్చేశారు. సభల్లో అందరితో పాటు కలిసి పట్టలపైనే కూర్చొనేవారు. ఆశ్రమములో ఉండే వంటపాత్రలన్నీ సగభాగం అమ్మగారు యిచ్చినవే. నా ఆధ్యాత్మిక సాధనకు ఎంతగానో సహాయపడ్డారు. 2002లో తొమ్మిదిరోజులపాటు కాష్టమౌనంగా శ్రీ రమాదేవిగారి గృహంలోనే మేడ – పై అంతస్తులో ఏకాంతంగా దీక్షలో ఉన్నాను. అప్పుడు నా ఆహార విషయం అమ్మగారే శ్రద్ధగా చూసుకునేవారు. స్వయంగా అమ్మగారే వంటచేసి పెట్టేవారు. మరపురాని మధురదినాలవి. తల్లిప్రేమ అంటే ఏమిటో తెలియని నన్ను కన్నబిడ్డవలె ఆదరించారు. శ్రీ రమాదేవిగారి గృహంలో మాదాల వేంకటేశ్వర్లు అనే ఒకతను యెంతగానో సేవచేస్తూ ఉండేవారు. ఒక సమయంలో శ్రీ రమాదేవి గారు

అతని గురించి నాతో మాట్లాడుతూ స్వామీ నా కడుపున పుట్టిన బిడ్డలు, కర్మపుత్రులు, వీడూ (మాదాల వేంకటేశ్వర్లు) నాకు నిజమైన జ్ఞానపుత్రుడని హృదయపూర్వకంగా చెప్పేవారు. అతను చనిపోయినప్పుడు, అతని మృతశరీరాన్ని స్మశానానికి బంధువులు తీసుకెళ్లేటప్పుడు శ్రీ రమాదేవిగారు తన యింటి ముందు ఆపుకొని అతని శరీరముపై పుష్పాలు చల్లి, ధారధారగా కన్నీళ్లు కార్చారు. ఇంతటి భాగ్యానికి ఎందరు నోచుకోగలరు? అతని భాగ్యమే భాగ్యము. అంతటి అదృష్టం అందరికి రమ్మన్నా రాదు. ఒక జ్ఞానయోగిని అనుగ్రహాన్ని పొందిన అతని జీవితము ధన్యాతిధన్యం. అతని కర్మ క్రతువులకు అవసరమైన పూర్తి ధనసహాయం అందించారు. నిజమైన సేవకుల పట్ల ఆమె చూపే దయ అంతటిది. మరొక్క ముఖ్యమైన మాట చెప్పుకోకతప్పదు. శ్రీ రమాదేవి గారి కుమారుడు శ్రీయుత దగ్గుబాటి వేంకటేశ్వరరావు దంపతుల ఉజ్వల భవిష్యత్తు కొరకు అభయప్రసన్న ఆంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ జరిపించి నిత్యపూజాకైంకర్యములు జరుగునట్లు మంచి అర్చకస్వామి బ్రహ్మశ్రీ వరుచూరి వేంకటరమణాచార్యుల వారిని నియమించారు. ఈ విషయంలో స్థలనిర్ణయం పూర్తి మా అభిప్రాయము ప్రకారమే జరిగింది. అమ్మగారి అభిప్రాయము మాత్రము మన ఆశ్రమములోనే జరిపించాలనే గట్టి పట్టుదలతో ఉండినారు. అప్పుడు నేను ఒక్కమాట చెప్పాను. "అమ్మా! ఒక చిన్న పూరిగుడిసెలో ఏనుగును తెచ్చి కట్టేస్తే ఎట్లుంటదమ్మా అన్నాను. అమ్మగారు తెగనవ్వారు ఆ సన్నివేశం మరచిపోలేము కదా!

ప్రస్తుతం అమ్మగారి కుటుంబంలో కుమారుడు, కోడలు, కూతుళ్లు, అల్లుళ్ళు, మనుమలు, మనుమరాండ్లు అందరూ క్షేమంగా ఉన్నారు. అందరు ఉన్నతస్థాయిలోనే ఉన్నారు. అమ్మగారి పట్ల ప్రతి ఒక్కరు చాలా విధేయతతో వ్యవహరించారు. శ్రీయుత డాక్టరుగారు తల్లిగారి విషయంలో చాలా శ్రద్ధ తీసుకున్నారు. ప్రారంభం నుండి కూడా ప్రత్యేకంగా మంచి కారు, డ్రైవరు ప్రత్యేక వంటమనిషి ఆరోగ్య విషయం ఎంతో జాగ్రత్త తీసుకొన్నారు. తల్లిపట్ల చాలా ప్రేమతో ప్రవర్తించేవారు. ఈనాడు ఆ దంపతులు ఎంతో ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అదంతా శ్రీ రమాదేవిగారి ఆశీర్వాదబలమే.

కీ.శే. శ్రీ దగ్గుబాటి రమాదేవి దంపతుల దివంగత ఆత్మలకు పరమశాంతిని ప్రసాదించాలంటూ జగనాథుని ప్రార్థిస్తున్నాను. అమ్మగారి శరీర బంధువులను పరమేశ్వరుడు సదా అనుగ్రహించుగాక!

చివరగా శ్రీ రమాదేవిగారు హైదరాబాద్ నుండి కారంచేడుకు వచ్చారని తెలిసి మూడవరోజు అమ్మగారి దర్శనానికి ఆశ్రమాన్నుండి వెళ్లాను. ఉదయం 9.30 గంటలకు వెళ్లాను. 11.30 గంటల వరకు అక్కడే ఉన్నాను. మా వద్ద ఉన్న సన్నని మంచి రుద్రాక్షమాలను అమ్మగారి మెడలో వేశాను. అంతకుముందు అమ్మగారి మెడలో ఉన్న బంగారు హారాలన్ని ఎప్పుడో ప్రక్కన పడేశారు. ఖాళీగా ఉన్న మెడలో రుద్రాక్షమాలను చూసుకొని ఎంతసంతోషపడ్డారో! అబ్బా! ఇప్పుడు నా ప్రాణానికి హాయిగా ఉందిస్వామి. నాకు ఇక్కడ ఉండే ప్రశాంతత మరెక్కడా ఉండదు స్వామి అంటూ ఇంకెక్కడకు వెళ్లను. ఒక్కటి రెండుసార్లు మంగళగిరి వెళ్ళి వెంటనే వస్తానన్నారు. అప్పుడు నేను ఆరోగ్యవిషయాలు, హైదరాబాద్ విషయాలు అడిగాను. అవి ఎప్పుడూ వుండేవే, ఇంకేమైనా ఆత్మవిషయాలు చెప్పండి అన్నారు. నేను ఆశ్రమము నుండి అమ్మగారి వద్దకు వెళ్లేటప్పుడు "కాలీకమలీవాలే బాబా'' రచించిన పక్షపాతరహిత అనుభవప్రకాశము అనే వేదాంత గ్రంథాన్ని తీసుకెళ్లాను. గ్రంథం తెరచి గురుశిష్యుల మధ్య జరిగిన సంభాషణను వినిపించాను. ఆ సమయంలో అమ్మగారికి చూపు చక్కగా ఉంది. వినికిడి చాలా బాగుంది. నీరసంగా లేరు. చైతన్యవంతంగా ఉన్నారు. గ్రంథం చదివినంతసేపు చక్కగా విన్నారు. అక్కడే అమ్మగారి అభిమానులు మరికొందరున్నారు. వాళ్లు సంతోషపడ్డారు. చాలాకాలంగా అమ్మతో ఉండి సేవచేస్తూ, వంటచేస్తూ ఉండే సుబ్బరావమ్మ గారు అక్కడకు వచ్చారు. సుబ్బరావమ్మ గారితో అమ్మా నీవు చాలా అదృష్టవంతురాలవు. అమ్మగారికి సేవచేసే భాగ్యం మీకు లభించింది అన్నాను. అప్పుడు శ్రీ రమాదేవిగారు అందుకొని నా పుణ్యము రూపుదాల్చి ఆ రూపంలో వచ్చి సేవచేస్తూందని అనుకుంటున్నాను. నా కన్నా అన్యంగా ఎవరున్నారని వేరుగా భావించాలి? అట్లనుకున్నప్పుడే అద్వైత సిద్ధి. నా కంటే వేరుగా ఏది తెలిసినా అద్వైతానికి హాని కలుగుతుంది. అద్వైత హాని నాకే మాత్రం ఇష్టంకాదు. ఉండే సద్వస్తువు ఒక్కటే. అది నేనేనన్న ధృఢనిశ్చయముతో ఉన్నాను. అక్కడి నుండి నా మనస్సు దిగిరాదు. అని చెప్పి మౌనం వహించారు. కొద్దిసేపు ఆగి అమ్మా నేను ఆశ్రమానికి వెళ్తున్నాను అని అన్నాను. శ్రీ రమాదేవిగారు సుబ్బరావమ్మతో చక్కెరకేళిపండ్లు, 1,116 రూపాయలు పైకము తెప్పించి మా చేతుల్లో పెట్టి నమస్కరించారు. నేనూ అమ్మగారి పాదములకు నమస్కరించాను. ఇంక వెళ్తానమ్మా అన్నాను. స్వామీ పాదాలు ఇలా పైన పెట్టండి. శరీరము వంగేస్థితిలో లేదు. నా సద్గురు దేవుడు శ్రీ మలయాళస్వామి ఈ రూపంలో యీ దశలో నా దగ్గఱకు వచ్చారని భావిస్తున్నాను అంటూ మంచంపైనుంచిన మా పాదాలను అమ్మగారి రెండుచేతులతో నమస్కరించారు. అప్పుడు నాలో కల్గినభావం దీపం మలిగిపోయేటప్పుడు పెద్దగా మండి ఆరిపోతుంది. అమ్మగారి శరీరం కూడా వచ్చే ఉగాదిరోజు భర్తగారు మరణించినరోజు శరీరం వదిలేస్తారేమో అని అనుకున్నాను. హైదరాబాద్ తీసుకెళ్లినవిషయం నాకు తెలియదు. అమ్మగారికి బాగా స్పృహ ఉండి ఉంటే అంగీకరించేవారు కాదు. భర్త గారు చెంచురామయ్య మరణించిన సంవత్సరాది అనగా ఉగాది పండుగకు సరిగా 15 రోజుల ముందు అమ్మగారు శరీరమును వదిలి బ్రహ్మైక్యం చెందారు. మనిషి మంచితనం, మహోన్నత వ్యక్తిత్వం మరణంతో తెలుస్తుంది అంటారు. బ్రహ్మలీన శ్రీ రమాదేవి గారి భౌతిక శరీరం మన కండ్లముందు ఇప్పుడు లేకపోయినా ఆమె కీర్తికాయం, ఆమె యశశ్శరీరం ఆచంద్రోతిరార్కం అట్లే నిలచి ఉంటుంది. అమ్మగారి ఆత్మ మన అందరి ఆత్మతో ఐక్యమై ఉంటుంది.

**ఓం లోకాస్సమస్తాస్సుఖినోభవంతు –**
**ఓం శ్శాంతిశ్శాంతిశ్శాంతిః ఓం తత్సత్. ఓమ్.**

# శ్రద్ధాంజలి



## కీ॥శే॥ శ్రీమతి **దగ్గుబాటి రమాదేవి** గారు

కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

---

## కరి మోహనరావు

ప్రిన్సిపల్, డి.సి.ఆర్.యం. కాలేజి & పీజి కోర్సెస్, ఇంకొల్లు.

---

## పొనుగుపాటి రామాంజనేయులు

కరస్పాండెంట్, నివేదిత హైస్కూల్,
ఇంకొల్లు.

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారు**

కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

---

## పోపూరి లక్ష్మీనారాయణ

అశోక ఉన్నత పాఠశాల, పెద్ద నందిపాడు.

---

## యస్.యం. బుడే

వైస్ ఛైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటి,
మార్టూరు.

# భాష్పాంజలి



కీ॥శే॥ శ్రీమతి **దగ్గుబాటి రమాదేవి** గారు

అతిథి మర్యాదలలో అన్నపూర్ణ, ఆత్మీయ భూషణంలో పరిపూర్ణ
అమరలోకానికి చేరిన సంపూర్ణ, కీ॥శే॥ దగ్గుబాటి రమాదేవి గారి
ఆత్మశాంతికై నిండు మనస్సుతో భగవంతుని ప్రార్థిస్తూ....

---

## నాదెండ్ల దశరధ రామయ్య

అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, అద్దంకి.

---

## గొట్టిపాటి శ్రీనివాసరావు

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్, అద్దంకి.

---

## కర్ణాటి విజయ్ కృష్ణ చౌదరి

s/o. లేటు సోమశేఖర్ (చిన్నా), మేదరమెట్ల.

# శ్రద్ధాంజలి



## కీ॥శే॥ శ్రీమతి **దగ్గుబాటి రమాదేవి** గారు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలతో మా అందరి హృదయాలలో సుస్థిర స్థానం
పొందిన అమృతమూర్తి కీ॥శే॥ దగ్గుబాటి రమాదేవి గారి
ఆత్మశాంతికై నిండు మనస్సుతో భగవంతుని ప్రార్థిస్తూ...

**యస్. వెంకటేశ్వరరావు**
**దుగ్గినేని వీరబ్రహ్మం**
**బి. నమశ్శివాయ**
**సి. సత్తెయ్య**
**జి. శ్రీనివాసరావు**
మరియు కార్యాలయ సిబ్బంది
**వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ, న్యూఢిల్లీ.**

కీ॥శే॥ దగ్గుబాటి చెంచురామయ్య గారి 24వ వర్ధంతి సందర్భముగా ప్రత్యేక వ్యాసం

# చిరస్మరణీయులు చెంచురామయ్య గారు



***సువిశాల ఆంధ్రదేశంలో సుసంపన్న గ్రామం కారంచేడు. సంపన్నులకే కాదు, దాతృగుణ సంపన్నులకు, సేవా గుణతత్పరులకు, సహృదయ హృదయ సంపన్నులకు నిలయం కారంచేడు. నా చిన్నతనంలో "నమ్మినబంటు" సినిమా చూశాను. ఆ సినిమాలో ఎడ్లుచేసే సాహసాలు, విన్యాసాలు రైతులను ఆకట్టుకున్నాయి. ఆ సినిమా తీసిన వాళ్ళు కారంచేడు రైతు పెద్దలేనని తెలిసి ఆనందించాను. అప్పటినించి గ్రామన్ని చూడాలని నా కోరిక. 1976 లోఅనుకుంటాను తొలిసారిగా గ్రామాన్ని చూశాను. ఇప్పుడున్నంత అభివృద్ధి అప్పుడు లేదు.***

పేరుకు గ్రామమైనా పట్టణ వాతావరణాన్ని తలపించే కారంచేడులో శ్రీ దగ్గుబాటి రంగయ్య చౌదరి నరసమ్మ దంపతులకు 1926 అక్టోబరు 6న శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య గారు జన్మించారు. బాల్యంలోనే తండ్రి చనిపోవడం తో చిన్నాన్న దగ్గుబాటి రాఘవయ్య చౌదరి గారి సంరక్షణలో పెరిగారు. రాఘవయ్య గారు క్రమ శిక్షణకు మారుపేరు. నీతి నిజాయితీలు వారి ఆస్తి గ్రామంలో అందరికీ ఆత్మీయులుగా వుండేవారు. విద్య పట్ల వారికి అభిమానం మెండు. చిరంజీవి చెంచురామయ్యను బాగా చదివించాలని ఆయన కోరిక. తండ్రి లేని లోటు కన్పించకుండా చెంచురామయ్య ను పెంచారు. రాఘవయ్యగారికి వ్యవసాయంతో పాటు వ్యాపారలావాదేవీలు కూడా వుండేవి.

చిన్నాన్న ప్రోత్సాహంతో చెంచురామయ్య గారు కారంచేడు లో ప్రాథమిక విద్యను పూర్తిచేశారు. పెదనందిపాడు హైస్కూలు విద్యను, గుంటూరు ఎ.సి. కాలేజిలో కళాశాల విద్యను పూర్తిచేశారు. ఎ.సి. కాలేజిలో డిగ్రీ చదివేటపుడు యన్.టి.రామారావు గారికి చెంచురామయ్య గారు జూనియర్ అప్పట్నించే రామారావు గారితో పరిచయం. సాన్నిహిత్యం వుండటం విశేషం. కొన్ని కలయికలు భవిష్యత్తులో ఏ మలుపులకు దారి చూపుతాయో తెలియదుగదా!

ఆ రోజుల్లో అంటే 1950 ప్రాంతాల్లో బి.ఎ., డిగ్రీ చదివిన వారికి గ్రామాల్లో ఎంతో గౌరవం వుండేది. మా అబ్బాయి బి.ఎ చదివాడని ఘనంగా చెప్పుకునే వారు. చెంచురామయ్య గారు బి.ఎ డిగ్రీతో స్వగ్రామంచేరి రాఘవయ్య గారికి సంతోషంకల్గించారు. మృదుస్వభావం, వినయ, విధేతలు, సంస్కార

వంతమైన ప్రవర్తన చెంచురామయ్య గారిక వన్నె తెచ్చిన గుణాలు ఈ గుణాలతోనే అటు ఉపాధ్యాయులకు, ఇటు గ్రామ ప్రముఖులకు చెంచురామయ్య గారి ప్రేమ ప్రాత్రుల య్యారు.

చెంచురామయ్య గారికి బాల్యంనుండే అభ్యుదయ భావాలుండేవి. సామాజిక చింతన ఉండేది. ఆ రోజుల్లో విద్యార్ధులు, మేధావులందరిపైన యం.యన్.రాయ్ ప్రభావం అధికంగా వుండేది. రాయ్ భావజాలం, విద్యావంతుల్ని ఆకట్టుకునేవి. ఆలోచింపచేసేవి. "రాడికల్ హ్యూమనిజం'' మానవాళిని రాయ్ ప్రసాదించిన నవ్య సిద్ధాంతాలు సమాజప్రగతికి మానవుడే మూల మనీ రాయ్ ప్రతి పాదించారు. ప్రపంచంలో అన్ని పరిణామాలకు మానవుడే కేంద్ర బిందువు. ఈ సిద్ధాంతంతోనే రాయ్ 1953లో డెహ్రూడూన్‌లో రాజకీయ పాఠశాలను నిర్వహించారు. ఆంధ్రదేశం నుండి పెద్ద సంఖ్యలో విద్యావంతులు పాఠశాలకు హాజరయ్యారు. జస్టిన్ ఆవుల సాంబశివరావు గారు ప్రఖ్యాత న్యాయవాది ఆవుల గోపాల కృష్ణమూర్తిగారు, డాక్టర్ యన్. ఇన్నయ్య గారు, బత్తుల భుజంగరావు గార్లతో చెంచురామయ్యగారు, డెహ్రడూన్ క్యాంపుకు హాజరయ్యారు. మన జిల్లా తరుపున చెంచురామయ్య గారితో పాటు రావిపూడి వెంకటాద్రిగారు (నాగండ్ల) కూడా క్యాంపుకు హాజరయ్యారు.

రాఘవయ్యగారు చెంచురామయ్య గారికి వివాహ ప్రయత్నాలు ప్రారంభించారు. బాల్యం నుండి స్వీయ వ్యక్తితో, స్వయం ప్రతిభతో ఎదిగిన చెంచురామయ్య గారికి పై చదువుల పట్ల అంతగా ఆసక్తి లేదు. ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లో చేరి, నెలజీతంతో, జీవితాన్ని గడపడం కంటే, తాత తండ్రుల నుండి వారసత్వంగా వచ్చిన వృత్తితోరాజసంగా బ్రతికేవ్యవసాయమే మేలన్నకున్నారు. అప్పట్లో వ్యవసాయం గౌరవ ప్రధానమైనవృత్తి

ఉద్యోగాలకు విలువ తక్కువ. ఈ నేపధ్యంలో చిన తండ్రి ప్రోత్సాహంతో, చెంచురామయ్యగారు వ్యవసాయంతో పాటు, వ్యాపార రంగాన్ని ఎంచుకుని భవిష్యత్తుకు బాసటవేసుకున్నారు. రాఘవయ్య గారి సలహాలతో పోగాకు, ఎరువులు, బొగ్గు వ్యాపారాల్లో నైపుణ్యం సంపాదించారు. క్రమంగా రాణించారు. వీటితోపాటు చిలకలూరిపేట, నర్సరావుపేట, పర్చూరు, వగైరా ప్రాంతాలకు ప్రవేట్ బస్సులు నడిపేవారు. చీరాల్లో పెట్రోలు బంకు నిర్వహించేవారు. కుమారుడు చెంచురామయ్య అభివృద్ధి రాఘవయ్యగారికి ఆనంద దాయకమైంది.

చెంచురామయ్యగారికి రమాదేవి గారితో వివాహమైంది. గుణవతి రమాదేవి గారి సాహచర్యం చెంచురామయ్యగారికి కలిసి వచ్చింది. రమాదేవి అంటే లక్ష్మీదేవి. చెంచురామయ్యగారితో చెంచు విష్ణు మూర్తికి సంకేతం నారాయణుడే నరుడై చెంచులక్ష్మి ని స్వీకరించడం లక్ష్మీదేవి అడుగుపెట్టిన చోటు సకల శుభాలు కలగడం మనకు తెలిసిందే!

రమాదేవిగారు ఉత్తమ ఇల్లాలు, భర్త మనోభావాలు తెలుసుకుని అన్యోన్యంగా నదుచుకునే వారు. నిత్యం వివిధ పనులతో పలు వ్యాపారాలతో తీరిక లేకుండా వుండే భర్తకు రమాదేవిగారు చేదోడు, వాదోడుగా వుండేవారు. రమాదేవి, చెంచురామయ్య గారి దాంపత్యం చిరునవ్వులతో చిరంజీవులతో కళకళలాడింది.

శ్రీ చెంచురామయ్య దంపతులకు నలుగురు సంతానం. డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారు కాగా, సరోజ, పద్మజ, నీలమోహన్ .

ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి గారితో చెంచురామయ్య గారికి సన్నిహిత సంబంధాలు వుండేవి. అప్పటికే, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులుగా, ఎ.ఐ.సి.సి. సభ్యులుగావున్న చెంచురామయ్య గారికి జిల్లా కాంగ్రెస్ నేతలు రొండా నారపరెడ్డి గారు, పిడతల రంగారెడ్డిగారు వంటి వారితో సత్సంబంధాలుండేవి. కాంగ్రెస్ పార్టీ అభిమానిగా, ఆచార్య రంగా సహచరులుగా కూడ చెంచురామయ్య గుర్తింపు పొంద్దారు. యన్.టి.రామారావు గారితో అప్పటికే పరిచయములున్న చెంచురామయ్య గారు బ్రహ్మానందరెడ్డి గారి దంపతులు ద్వారా మరింత సన్నిహితులయ్యారు. రామారావుగారితో వియ్యామందుకోవడానికి బ్రహ్మానందరెడ్డి గారి సతీమణి రాఘవమ్మ గారు చోరవతో హైదరాబాద్‌లో నారపరెడ్డి గారి ఇంట్లో రామారావు గారి కుమారుడు జయకృష్ణ గారికి చెంచురామయ్య గారి కుమార్తె సరోజకు పెండ్లి చూపులు జరిగాయి. ఆ తరువాత చెంచురామయ్య కుమారుడు వెంకటేశ్వరరావు తో యన్.టి.ఆర్. కుమార్తె పురంధరేశ్వరికి వివాహము అయింది.

చెంచురామయ్యగారు సంతృప్త మనస్కులు. నిరాడంబర జీవనులు. తాను సంపన్నుడననే అహంభావం వారి మాటల్లోగాని, నడవడిలో గాని వుండేదికాదు.

చెంచురామయ్య గారు కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల పాత్రపోషించిన నాయకుడే అయినప్పుకీ ఆనాటి కాంగ్రెస్ పెద్దలతో నాయకులతో సన్నిహిత పరిచయాలున్నప్పటికీ వాటిని తన స్వప్రయోజనాలకు వినియోగించుకోలేదు. చిన్నతనం నుండి నలుగురిమేలుకోరే మనస్తత్వంవున్న చెంచురామయ్య గారు తమ

వలుకుబడిని, స్వగ్రామాభివృద్ధికే వినియోగించారు. గ్రామంలోని బడుగు, బలహీన వర్గాలవారికి ఆప్తులయ్యారు. వరించివచ్చినపదవులను అలంకారంగా కాక పదిమంది సంక్షేమానికి వాటిని వినియోగించిన నిస్వార్థ ప్రజా సేవకులు చెంచురామయ్యగారు.

శ్రీ చెంచురామయ్యగారు.

దాతృత్వానికి, ఉదారగుణానికి మారుపేరయిన చెంచురామయ్య గారు గ్రామంలో మండలకాంప్లెక్స్ భవననిర్మాణాలకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా అందచేసి, తమ వితరణ శీలతను బాటుకున్నారు.



చీరాల వ్యవసాయమార్కెట్‌కమిటి ఛైర్మన్ గా పనిచేసినపుడు రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. రైతులకు నేరుగా ఎరువుల, పురుగు మందులు అందేటట్లు ఆనాడే కృషిచేసిన దార్శనికుడు

ఇంకొల్లులో స్పిన్నింగ్‌మిల్ నిర్మాణానికి కృషిచేసిన వారిలో చెంచురామయ్య గారు ప్రముఖులు ఆనాటి నాయకులు సహకారంతో మిల్లు ఏర్పాటుకు అవసరమైన అన్ని పనులను చూశారు.

అధికారులతో సంప్రదింపులు జరిపారు. స్పిన్నింగ్ మిల్లు అటు రైతులకు, ఇటు పేదసాదలకు ఎంతో ప్రయోజనకారిగా ఉంటుందని ఆయన ఆశించారు.

చెంచురామయ్యగారు నిష్కామకర్మయోగి నిస్వార్థ త్యాగి రమారమి నాలుగు దశాబ్దాలపాటు రాజకీయాల్లో వున్నప్పటికి, వారు ఏనాడు పదవులనాశించలేదు. దరించి వచ్చిన పదవును కాదనలేదు. రాజకీయాలు గుర్రపు పందెంలాంటివని తరుచూ అంటుండేవారు. తెలియని వాడు గుర్రం ఎక్కితే పడిపోవడం ఖాయం. కనుకనే రాజకీయాలకు దూరంగా, నాయకులకు సన్నిహితంగా వుండేవారు. ఆచార్య రంగాగారి స్ఫూర్తి తో రైతుల సంక్షేమానికి కృషి చేశారు. గ్రామంలోని పేద రైతులకు పెట్టుబడులు పెట్టేవారు. సాటిరైతులను ప్రేమించేవారు. ఈ సాన్నిహిత్యమే వారిని రైతు బాంధవునిగా మార్చింది.

రాజకీయాల్లో కడిగిన ముత్యం లాంటి చెంచురామయ్యగారికి యన్.టి. రామారావుగారు వియ్యంకులు కావడంతో 1982లో వారి జీవితం మరో మలుపు తిరిగింది. 1982 మార్చి 29న యన్.టి.ఆర్. గారు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రకాశం జిల్లాలో పార్టీని బలోపేతం చేసే బాధ్యతను రామారావుగారు చెంచురామయ్యగారికి అప్పగించారు. అప్పటికే జిల్లా కాంగ్రెస్ పార్టీలో ముఖ్యభూమిక పోషిస్తున్న చెంచు రామయ్య గారు వియ్యంకులు మాటకు బద్ధులయ్యారు.

రామారావుగారి పిలుపుతో రాజకీయల్లోకి కొత్తతరంవచ్చింది. యువకులు రంగప్రవేశం చేశారు. కాంగ్రెస్ నుండి ఎందరో తెలుగుదేశంలోకి వచ్చి చెంచురామయ్య గారి ఆశీస్సులతో గొట్టిపాటి హనుమంతరావుగారు, దామచర్ల

ఆంజనేయులు గారు, చప్పిడి వెంగయ్యగారు, పిడతల రామభూపాలరెడ్డి గారు, ఆరేటి కోటయ్య గారు, చిమటా సాంబుగారు, పొనుగుబాటి కోటేశ్వరరావు గారు, కాటూరి నారాయణస్వామి గారు, వంటి వారెందరో పార్టీలోకి వచ్చారు. జిల్లాలో రామారావు గారికి కొండంత బలం వచ్చింది. అనంతరం జరిగిన సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అఖండ విజయం సాధించింది. జిల్లా నుండి చెంచురామయ్యగారి సన్నిహితులు, అనుచరులు శాసన సభ్యులయ్యారు. అనంతరం మంత్రులయ్యారు. ఆర్టీసి ఛైర్మన్‌లు అయ్యారు. డి.సి.సి. బ్యాంకు అధ్యక్షులయ్యారు. జిల్లా పరిషత్ ఛైర్మన్‌లయ్యారు. అప్పటి మార్టూరు శాసనసభ్యులు గొట్టిపాటి హనుమంతురావు గారిని జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా గెలిపించి మార్టూరు స్థానం నుండి తన కుమారుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు రాజకీయ ఆరంగేట్రం కల్పించారు చెంచురామయ్య గారు. అది మొదలు డా॥ దగ్గుబాటి ఓటమి ఎరగక కుండా శాసన సభ్యులుగా లోకసభ, రాజ్యసభ సభ్యులుగా గెలుపొందుతూనే ఉన్నారు. అందరూ అన్నీ అయినప్పటికీ చెంచురామయ్యగారు తామరాకు మీద నీటిబొట్టులా నిలచి పోయారు. అదే చెంచురామయ్యగారు విలక్షణ వ్యక్తిత్వం.. పరోపకారమనస్తత్వం.

చెంచురామయ్యగారి విద్యపట్ల మక్కువ ఎక్కువ. సమాజభివృద్ధికి విద్య ప్రధానసాదనమని వారి నమ్మకం. కనుకనే పెద్దకుమారుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు గారిని డాక్టర్ కోర్సు చదివించారు. కుమార్తెలను విద్యాధికులను చేశారు.

ఈ నేపథ్యంతోనే 1985లో తమ తండ్రిగారి పేరుతో నడుస్తున్న విద్యా సంస్థలు ఉన్నత ప్రమాణాలతో, ఉత్తమ ఫలితాలతో నడపాలన్నది డాక్టర్ గారి ధ్యేయం ఈ లక్ష్యంతోనే కొట్లాది రూపాయాలు వెచ్చించి భవనాలతో పాటు, ఆధునిక వసతులు, సౌకర్యాలు కల్పించారు. సుశిక్షితులైన అధ్యాపకులను, ఉపాధ్యాయులను నియమించారు. ప్రస్తుతం 2 వేల కు పైగా విద్యార్థులతో దగ్గుబాటి విద్యా సంస్థలు మినీయూనివర్సిటీగా విరాజిల్లుతున్నాయి. డాక్టర్ దగ్గుబాటి స్వీయపర్యవేక్షణలో ఉన్నత ప్రమాణాలతో నడుస్తున్నాయి.

అందరూ నిద్రపోయేటప్పుడు మేలుకొని, లోకంగురించి ఆలోచించే వాడే నిజమైన మనిషి, మానవత్వంతో పరిమళించే

## దళితులకు ఉన్నత స్థానాన్ని కల్పించిన మహానేత చెంచురామయ్య

వందేమాతర ఉద్యమంలో పల్నాడు, పెద్ద నందిపాడు, చీరాల సహాయ నిరాకరణ ఉద్యమానికి నాంది అయిన పెద్దనందిపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థిగా, భారత స్వాతంత్రఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ వైపు ఆకర్షితుడై జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఆనాటి పెద్దల సహాకారంతో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించిన మహా నాయకుడు చెంచురామయ్య గారు. వారితో జిల్లా పార్టీ కార్యదర్శిగా పనిచేసే అవకాశం నాకు లభించడం అదృష్టం. గ్రామంలో వెనుకబడిన తరగతులు, ధళితులకు నివాస గృహల నిర్మాణాన్నికి కృషిచేసిన ప్రజా సేవకుడు.

1983 ఎన్నికలలో ధళిత వర్గాలకు, వెనుకబడిన తరగతులకు, అల్ప సంఖ్యాక వర్గాలవారికి శాసన సభ్యులుగా యువతకు అవకాశం కల్పించడంలో ఆయన కృషి మరువరానిది. ఆయన మాటలలో చిన్నవాడు ఎదుటివారికి సాయంచేయాలన్న ఆపేక్షలో పెద్దవారు. నాకు తెలిసి ఎవరికి అపకారం చేయని ఉపకారి. ప్రత్యేకించి శాసనసభలో తెలుగుదేశం ప్రభుత్వం తొలిరోజుల్లో ఒక దళితుడినైన నాకు కీలకమైన చీఫ్‌విఫ్ పదవిని ఇప్పించడంలో వారి పాత్ర ప్రసంశనీయం, మరువరానిది. టి.టి.డి. పార్టీ అభివృద్ధికి కృషి చేసి గొట్టిపాటి హనుమంతరావు గారి జిల్లా పరిషత్ ఎన్నికలలో భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించిన రాజకీయ రాజకీయ ధురంధరుడు. అప్పటివరకు విభేదాలతో ఉన్న కందుకూరులోని దివి కొండయ్య చౌదరి, మానగుంట ఆదినారాయణ రెడ్డి వర్గాలకు, గిద్దలూరులోని పిడతల రంగారెడ్డి వారి ప్రత్యర్ధి వర్గానికి సయ్యోధ్య చేసి జిల్లా పరిషత్‌గెలుపులో చెంచురామయ్య కీలక ప్రాత వహించారు. నన్ను కుటుంబ సభ్యులుగా చూచుకొని నా ఉన్నతికి కీలక పాత్ర చెంచురామయ్య గారు అని చెప్పటానికి నేను గర్వపడతాను. ఆయన ఫోటో ఎప్పుడు మా ఇంటిలోనే ఉంటుంది.



**ఆరేటి కోటయ్య,**
మాజీ ఆర్.టి.సి. ఛైర్మన్,
ఒంగోలు




వాడే పరోపకారి మంచిని పంచేవాడే మానవొత్తముడు. ఆశయాలు, ఆదర్శలు, వంటి పెద్దె పెద్ద మాటలు చెంచురామయ్య గారికి ఇష్టంవుండదు. తనకు నచ్చిన పనిని, తన దారిలో చేసుక పోవడం వారి నైజగుణం. మృదుభాషణం వారికి భూషణం. సంస్కారవంతమైన నడవడి వారికి ఆభరణం. అన్నింటికీమించి ఎంత ఎదిగినా, ఒదిగి వుండే వ్యక్తిత్వం వారిది.

చెంచురామయ్యగారు, నిలువెత్తు తెలుగుతనానికి ప్రతీక. చెరగని చిరునవ్వు విశాలమైన ఫాలభాగం , కాంతి దీపాల్లాంటి కళ్లు, పాదాలవరకు చెంగువిడిచిన పేటంచు ఖద్దరు పంచె, నిండైన తనవ్యక్తి త్వానికి నిదర్శనం గా , తెల్లని చొక్కా, తొణకని నడక, తూలని మాట ఇదీ చెంచురామయ్యగారి నిలువెత్తుమూర్తి అచ్చమైన పల్లెటూరి రైతులా వారు అందరికీ తలలో నాల్కలా వుండేవారు. కోరివచ్చిన రైతులకు, సినిమానిర్మాతలకు పెట్టుబడులు పెట్టేవారు. ఏనాడూ లెక్కల్లో తేడావుండేదికాదు. గణితశాస్త్రం 1+1=2 అని చెబితే చెంచురామయ్య గారి వ్యక్తిత్వం ఋజువర్తనకు నిదర్శనంగా వుండేది.

ప్రతి వ్యక్తి జీవితంలో చీకటి కోణాలు, వెన్నెల తోరణాలుంటాయి. చెంచురామయ్య గారు తమ ద్వితీయ పుత్రుడు చి॥ నీలమోహన్ ఆకస్మిక మృతికి కుంగిపోయారు. ఎంతో వృద్ధిలోకి వస్తాడనుకున్న కొడుకు అందకుండా పోవడం చెంచురామయ్య దంపతులను కలచివేసింది. ఈ విషాదం నుండి కోలు కుంటున్న దశలోనే కారంచేదులోని వారి స్వగృహంలో నక్సలైట్లు 1989 ఏప్రియల్ 6న కాల్పులు జరిపి చెంచురామయ్య గారిని చంపివేశారు. ఈ సంఘటనలతో కారంచేడు తోపాటు ప్రకాశం జిల్లా ఉ లిక్కిపడింది. రాష్ట్ర వ్యాప్తంగా చెంచురామయ్య గారి హత్య సంచలనం సృష్టించింది. అప్పటి ముఖ్యమంత్రి యన్.టి.రామారావు గారు హుటాహుటిన కారంచేడు వచ్చారు. కాల్పులు జరపాల్సినకారణమేమిటి గూఢచారి వర్గాలద్వార ఆరా దీశారు. అయినా కారణం తెలియలేదు. చీమకు కూడ అపకారం చేయని చెంచురామయ్య గారి జీవితం విషాదంగా ముగియడం వారి నన్ని హితులందర్నీ మానసిక క్షోభకు గురిచేసింది. అనంతరం 5 సంవత్సరాలు పైగా కోర్టులో విచారణ జరిగింది. చెంచురామయ్య గారిపై కాల్పులకు కారణమేమిటి ఇప్పటికీ అంతుచిక్కని రహస్యంగానే వుంది.

చెంచురామయ్య గారి జీవితంలో వైవిధ్యంవుంది. వైరుధ్యంలేదు.

“అనన్యాశ్చితయంతోమాం
ఏ జనాః పర్యుపాసతే
తేషా నివ్యాభియుకానాం
యోగక్షేమం వహామ్యహం''

అంటారు. గీతాకారుడు శ్రీ కృష్ణుడు నన్ను ఎవరు నిత్యం తలుచుకుంటారో వారి యోగక్షేమాలు నేను చూస్తాను ” అన్న గీతావచనం చెంచురామయ్య గారి జీవితానికి అక్షరాలా వర్తిస్తుంది. 63 ఏళ్ళ జీవితంలో సుమారు నాలుగు దశాబ్దాల సామాజిక జీవనంలో భాగస్వామి అయిన చెంచు రామయ్య గారు నిండు మనిషి. పరిపూర్ణమైన వ్యక్తి నిండు మనంబు నవ్యనీత సమంబు” అన్న ఆదికవి నన్నయ్యగారి వాక్కు చెంచురామయ్య గారికి సార్ధకమైతుంది.

విద్యార్థిదశలో రామ్ నవ్య మానవ వాదంతో ప్రభావితులైన చెంచురామయ్య గారు దేవుణ్ణి నమ్మారో లేదో తెలియదు కానిమానవుణ్ణి మాత్రం పరిపూర్ణంగా విశ్వసించారు. మానవసేవే దైవ సేవగా భావించారు. తను సంపాదించిన సొమ్మును విద్యాలయాల కోసం ఖర్చుచేశాడు. విద్యా జ్యోతిని వెలిగిస్తే సమాజం అభివృద్ధి చెందుతుందని వారి నమ్మకం కనుకనే చెంచురామయ్య గారు భౌతికంగా మన మధ్యలేకపోయినా దగ్గుబాటి విద్యా సంస్థల ఇంకొల్లులోని '' ప్రాంతీయ విద్యా వైజ్ఞానికాభివృద్ధి సంఘం, పెద్దలు చెంచురామయ్య గారిని కలిశారు. తాము నిర్వహిస్తున్న జూనియర్ కళాశాల నిర్వహణ బాధ్యతలు స్వీకరించాల్సిందిగా కోరారు. వెంటనే సానుకూలంగా స్పందించిన చెంచురామయ్య గారు దివంగతులైన తమ కుమారుడు చి॥ నీలమోహన్ పేర

లక్షరూపాలు విరాళాన్ని కళాశాలకు అందజేశారు. అప్పటి కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఘంటా రామకృష్ణయ్య గారు కమిటీ పెద్దలతో చర్చించి, ఏక గ్రీవ




తీర్మానంతో కళాశాల పేరును దగ్గుబాటి నీలమోహన్ జూనియర్ కళాశాలగా మార్పు చేశారు. దీంతో ఇంకొల్లు ప్రాంతంలో విద్యాభివృద్ధికి చెంచురామయ్య గారిచ్చిన చేయూత సహకారంలతో విద్యాకుసుమాలు విరబూశాయి. చెంచురామయ్య గారు నాటిన చిన్న మొక్క క్రమంగా పెరిగి, పెద్దదై విద్యాకల్పవృక్షమైంది 1985లో శ్రీ దగ్గుబాటి చెంచురామయ్య డిగ్రీ కళాశాలను 1990లో దగ్గుబాటి చెంచురామయ్య వ్యాయామ కళాశాల (బి.పి.ఇడ్ కాలేజి) 2007లో నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధంగా పి.జి. కోర్సులు ప్రారంభమయ్యాయి. తొలుత యం.యస్.సి. (కెమిస్ట్రీ), అనంతరం ఎ.ఇ.టి. అధికారిక అనుమతితో యం.సి.ఏ,, యం.బి.ఏ, బి.ఫార్మసీ కోర్సులు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలోనే డాక్టర్ దగ్గుబాటి దంపతులు యన్.టి.ఆర్. విజ్ఞాన కళాక్షేత్రం ఆధ్వర్యంలో నివేదిత ఇంగ్లీష్ మీడియం స్కూలును ప్రారంభించారు. గ్రామీణ పేద విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువులను అందించాలనే ఏకైక లక్ష్యంతో స్కూలు ప్రారంభమైంది. ప్రస్తుతం 1400 మంది బాల బాలికలతో జిల్లాలోనే అగ్రగామిగా గుర్తింపు పొందింది. ప్రాంగణంలో అక్షరజ్యోతిగా వెలుగుతునే వున్నారు.

దయగలహృదయమే

దైవ మందిరం దయార్థ హృదయులైన చెంచురామయ్య గారు పేద బడుగు బలహీన వర్గాల కు పెన్నిధి వారు చనిపోయినపుడు పేదలు కన్నీరుమున్నీరుగా విలపించడం అందుకు తార్కాణం ఎదుటివారి సొమ్మును అమాయితంగా ఆశించకుండా, తన స్థాయిని పెంచి పోయి చాచించకుండా, ఆశించి వచ్చినవారికి లేదనకుండా తృణమో పణమో ఇచ్చి సంతోషంగా పంపడం చెంచురామయ్య దంపతుల జీవన విధానం.

ఉన్న ఊరు, కన్న తల్లిరుణం, తీర్చుకోలేనిది. ఆ రుణాన్ని కొంతయినా తీర్చుకుని, దానగుణంతో శాంభించిన చెంచురామయ్యగారు సర్వాదాస్మరణీయం. శతధాచిరస్మరణీయులు.

తండ్రిగారి ఆశయాలు ఆలోచనలు, ఆదర్శశాల కొనసాగింపులో భాగంగానే డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు, డాక్టర్ పురంధీశ్వరి దంపతులు చెంచురామయ్య గారి మూర్తిని స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపేందుకు కారంచేడులోని మండలకార్యాలయాల ప్రాంగణంలో వారి కాంశ్య విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషదాయకం ప్రఖ్యాత ఆంగ్లకవి హెచ్.డబ్ల్యూ లాంగ్‌ఫెలో మన పూర్వీకులు, మహనీయులు నడిచి వెళ్ళిన మార్గంలో వారి పాదముద్రలను ముద్దాడి, వారి అడుగుల్లో సాగినపుడే వారి ఆశయాలు నిజమవుతాయి. అంటాడు. డాక్టర్ దగ్గుబాటి దంపతులు ప్రస్తుతం ఆ మార్గంలోనే పయనిస్తున్నారు. మనసున్న మంచిమనుషులుగా ప్రకాశిస్తున్నారు.

**- డాక్టర్ బీరం సుందరరావు**

ఇంకొల్లు.

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ దగ్గుబాటి చెంచురామయ్య- రమాదేవి** గారికి

శ్రద్ధాంజలి ఘటిస్తూ.....

---

**జక్కా లక్ష్మీప్రకాషరావు,** మాజీ మునిసిపల్ ఛైర్మన్

**జక్కా లక్ష్మీకుమారి,** మాజీ కౌన్సిలర్

మార్కాపురం

# శ్రద్ధాంజలి



**కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారు**

కీ॥శే॥ శ్రీమతి దగ్గుబాటి రమాదేవి గారి
పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...

**పోశం మధుసూధనరెడ్డి,** మాజీ యం.పి.పి., తాళ్ళూరు

**కంచర్ల విజయభాస్కర్,** హైదరాబాద్

**డా॥ తాళ్లూరి ఆంజనేయులు,** కారంచేడు

**బాబ్జి,** విజయవాడ

**పాతూరి వెంకటేశ్వరరావు,** హైదరాబాద్

**వై. వెంకటేశ్వరరావు,** రైతునేస్తం, హైదరాబాద్

# త్యాగేనైకే అమృతత్వమానశుః

***కొందరు పుట్టుకతోటే గొప్పవాళ్లుగా పుడతారు. మరికొందరు గొప్పవాళ్ళుగా చేయబడతారు. ఇంకొందరు గొప్పవాళ్ళమని అనుకుంటారు అని పెద్దల మాట. ఇది లోకంలో మనకళ్ళముందే మసలుతున్న మనుష్యుల్ని చూస్తే పచ్చి నిజంగా తోస్తుంది. ఎందుకంటే చాలామంది వాళ్ళకి గొప్పతనం లేకపోయినా తాము గొప్ప వాళ్ళమనుకుంటారు. మరికొందరు వాళ్ళు గొప్పవాళ్ళు అన్న సంగతి వాళ్ళకు తెలియకపోయినా ఎదుటి వాళ్ళ దృష్టిలో గొప్పవాళ్లుగా కీర్తింపబడతారు. ఇంకొంతమంది నిజంగానే గొప్పవాళ్ళయి వాళ్ళ గొప్పతనాన్ని నిలబెట్టుకుంటూ అన్ని వేళలా అంటే అన్ని పరిస్థితుల్లోను సహజాతంగా వారసత్వంగా వచ్చిన ఔన్నత్యాన్ని, గాంభీర్యాన్ని వీడకుండా హుందాగా దర్జాగా జీవితాంతం గడిపి తనువు చాలిస్తారు***

అయితే గొప్పతనం అనే మాట సాపేక్షికమైన పదం. దీన్ని ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా నిర్వచిస్తుంటారు. సర్వజన సమ్మతమైన గొప్పతనం మాత్రం త్యాగం వల్లనే వస్తుంది. ఆ త్యాగం ధనం కావచ్చు. ప్రాణం కావచ్చు, లేదా పదవి కావచ్చు. నిస్వార్థమైన, ఆకస్మిక ప్రాణత్యాగం అందరిదృష్టిలో అత్యున్నతమైన త్యాగంగా పరిగణింపబడుతుంది. అందరి అభిమానాన్ని చూరగొంటుంది. అలాంటి ఆకస్మిక ప్రాణత్యాగం మన దేశంలో గాడ్సే చేతిలో ప్రాణాలు వదిలిన గాంధీ, సొంత అంగరక్షకుల చేతిలో మరణించిన ఇందిరాగాంధీ, హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన వై.యస్.రాజశేఖర్ రెడ్డిలలో కనిపిస్తుంది. అలాగే అంతటి స్థాయి త్యాగం కాకపోయినా తనకి ఏ అన్నెం పున్నెం తెలియకపోయినా అకారణంగా అన్నల దృష్టిలో అనుమానంతో అపరాధిగా ముద్రపడి ఆవేశంలో ఆలోచన నశించి తన గ్రామ ప్రజలు కొందరు చేసిన దుందుడుకు చర్యకు శిక్షగా ఆకస్మికంగా తన ప్రాణాలు బలిపెట్టిన నిర్దోషి, నిరపరాధి కీ॥శే॥ దగ్గుబాటి చెంచురామయ్య గారు కూడా నా దృష్టిలో ఒక త్యాగమూర్తి.

ఎందుకంటే తెలిసి చేసినా తెలియక చేసినా తప్పు తప్పే అయినట్లు సంకల్పితంగా లేదా అసంకల్పితంగా పరుల కోసం జరిగిన ఆత్మ బలిదానం కూడా త్యాగమే అవుతుంది. గాంధీ దేశవిభజన నిర్ణయ కారణంగా గాడ్సే ఆగ్రహానికి గురై అసువులు వీడినట్లు, ఆపరేషన్ బ్లూస్టార్ కారణంగా అంగరక్షకులైన సిక్కుల ఆగ్రహానికి ఇందిరాగాంధీ గురైనట్లు, కొందరు కారంచేడు గ్రామ ప్రజల ఆవేశపూరిత ఆలోచనా రహిత ఉన్మాదపు చర్యతో నాటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు గారి వియ్యంకుడై






కారణంగా జరిగిన అనర్ధానికి కారకుడు ప్రేరకుడు ఆయనే అని 'అన్న'ల చేతఅన్యాయంగా అనుమానింపబడి వారి ఆగ్రహానికి గురై అందరి దృష్టిలో ప్రథమ ముద్దాయిగా ముద్రపడి తన గ్రామ ప్రజల కోసం అసంకల్పితమైన ఆకస్మిక ప్రాణ త్యాగం చేశాడు. అందువల్ల నా దృష్టిలో దగ్గుబాటి చెంచురామయ్య గారు కారంచేడు గ్రామంలో చిరస్మరణీయమైన త్యాగమూర్తిగా నిలిచివుంటాడు.

ఆయన వ్యక్తిత్వం తెలియని బయటి ప్రజలకు అంటే కారంచేడు గ్రామేతర ప్రపంచానికి ఇది వింతగా తోచవచ్చుకాని నాకు తెలిసినంతలో ఆయన స్వభావరీత్యా ఇది యధార్థం. 1954లో కారంచేడులో జన్మించిన నేను చెంచురామయ్య గారి పెద్దబ్బాయి డా॥ వెంకటేశ్వరరావు గారితో కలసి వై.యన్.ఒ.హెచ్. స్కూల్‌లో యస్.యస్.యల్.సి. పర్యంతం (1969) చదివాను. ఆ తర్వాత ఆయన పి.యుసి. చదివి మెడిసిన్ వైపు వెళ్ళగా నేను సంస్కృత కళాశాలలో తెలుగు భాషా ప్రవీణ చదువుకోవడానికి పొన్నూరు వెళ్ళాను. ఈ సందర్భంలో గమనించవలసిన అంశం ఏమంటే వెంకటేశ్వరరావు గారితో కలసి చదివినా నాకు అప్పట్లో ఆయనతో అంత సాన్నిహిత్యం లేదు. ఎందుకంటే వాళ్ళది చాలా పెద్దకుటుంబం. మాది చాలా చిన్న కుటుంబం. కాకపోతే అప్పుడప్పుడు చిన్న వయస్సు కాబట్టి నేను భయంతో వాళ్ళ ఇల్లు మా ఇంటికి దగ్గరైనా ఎక్కువగా వెళ్ళకపోయినా తాను (డాక్టర్ గారు) బయటకు వచ్చినప్పుడు గోలీకాయలు లాంటి ఆటలు మాత్రం అదికూడ ఒకటి, రెండు పర్యాయాలు మాత్రమే ఆడ్డం జరిగింది. ఎప్పుడన్నా వాళ్ల ఇంటికి వెళ్ళినప్పుడు వాళ్ళ నాన్న గారు చెంచురామయ్య గారు పంచె కట్టుతో కుర్చీలో ఉండగా చూచి బయట గేటునుంచే భయంతో వెనక్కి వచ్చే వాణ్ణి అందువల్ల చెంచురామయ్య గారితో కాని, డాక్టరు గారితో కాని అప్పట్లో నాకు హైస్కూలు చదువు పూర్తయ్యే దాకా అంతగా చనువు లేదని చెప్పడానికే ఇదంతా చెప్పవలసి వచ్చింది.

చెంచురామయ్య గారితో మొదటిసారిగా నేను మాట్లాడింది పొన్నూరులో 1974లో భాషా ప్రవీణ పూర్తిచేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నప్పుడు మాత్రమే. 1974 ఆగస్టులో 28వ తేదీన తిమ్మసముద్రం శ్రీ గోరంట్ల వెంకన్న ఓరియంటల్ కాలేజీలో తెలుగు లెక్చరర్ పోస్టుకి ఇంటర్వ్యూకి వెళ్ళబోయేటప్పుడు మా నాన్నని తీసుకొని వాళ్లింటికి వెళ్ళడం జరిగింది. ఎందుకంటే చెంచురామయ్య గారు తెలంగాణలో పొగాకు వ్యవసాయం చేస్తున్న మా వూరి ప్రజలకు చాలామందికి అనలేను కాని ఆయన ఇష్టపడ్డ కొందరికి పెట్టుబడులు పెట్టడం జరిగింది. అలా పెట్టుబడి అందుకున్న వాళ్ళలో మా నాన్న కూడా ఒకడు. ఆ పరిచయంతో మా నాన్నతో నేను వెళ్ళగానే ఆయన తన

మిత్రుడు, శ్రీ గోరంట్ల వెంకన్న ట్రస్టు పాలకమండలి సభ్యుడైన ముద్దన చిన భాస్కరరావు గారికి (అప్పట్లో ఆయన ఒంగోలు మంగమ్మ జూనియర్ / డిగ్రీ కాళాశాల సెక్రటరీ) ఒక ఉత్తరం వ్రాసియివ్వడం జరిగింది. చెంచురామయ్య గారితో ముఖాముఖి మాట్లాడిన మొదటి సందర్భం అదే. మల్లెపువ్వులాంటి తెల్లటి అత్యంత సన్నిహితంగా కొద్దికాలం పాటు గమనించిన అనుభూతి నాకుంది. చెంచురామయ్య గారు చాలా మితభాషి. హుందాగా, రాజసంగా, గంభీరంగా, మితంగానే మాట్లాడతారు. ఆయన ఎవరితో మాట్లాడినా ఎవరికైనా సహాయం చేసినా ఆయన మనసుకి నచ్చి నమ్మదగ్గ వ్యక్తి అయితేనే అది జరుగుతుంది. లేదంటే ఏదీ గ్రామంలో 1967-68 ప్రాంతంలో కె. విజయభాస్కర్ రెడ్డి, రొండా నారపరెడ్డి గార్లను (మరికొందరి పేర్లు నాకు గుర్తు లేదు) గ్రామానికి రప్పించి మా యజ్ఞశాల పేట మెయిన్ బజారులో ఊరేగింపు జరపడం నాకు గుర్తు.

కాగా చెంచురామయ్య గారితో నాకు బాగా సాన్నిహిత్యం ప్రారంభమైన



పంచెకట్టుకట్టి పంచలో కుర్చీలో కూర్చోని తెలుగు దిన పత్రికలను నిత్యం నఖశిఖ పర్యంతం చదివే అలవాటున్న చెంచురామయ్య గారి వద్దకు వెళ్ళి ఆయన పలకరింపు కోసం ఎదురు చూస్తూ కూర్చోమనే వరకు నిలబడి తర్వాత కుర్చీలో కూర్చొని పిచ్చాపాటి మాట్లాడే అవకాశం కలగడం మా వూరి ప్రజలకు మరచిపోలేని అనుభూతిగా మిగిలిపోతుంది. అలాంటి అలవాటున్న మావూరి మరో వ్యక్తి కీ॥శే॥ యార్లగడ్డ రంగనాయకులు చౌదరి గారు (నేను గమనించినవారిలో). వీళ్ళిద్దరినీ జరగదు. అది ఆయన తత్వం. రంగనాయకులు చౌదరి గారు కూడా అంతే. అందుకే ఆయనంటే అప్పట్లో కొందరికి గిట్టేదికాదు. ఆయన పద్ధతి తప్పుకాదని నా అభిప్రాయం. ఎందుకంటే ఎవరైనా అంతేకదా. నచ్చినవాళ్ళనే చేరదీస్తారు కాని అందర్నీ ఆదరించరు కదా! ఆ వూరికి ఈ ఊరు ఎంతో ఈ ఊరుకి ఆ వూరు అంత. అని పెద్దలంటారు. చెంచురామయ్యగారికి అప్పట్లో కాంగ్రెసు పార్టీలో ప్రముఖులతో సన్నిహిత సంబంధాలున్నాయి. నేను హైస్కూల్‌లో చదువుకొనే రోజుల్లో కారంచేడు సమయం కారంచేడు గ్రామ పంచాయతీ ఎన్నికల ఘట్టం. నేను తిమ్మసముద్రంలో ఉద్యోగంలో చేరాక కొంతకాలానికి పంచాయతీ ఎన్నికలొచ్చాయి మా గ్రామానికి. సం॥ బాగా గుర్తు లేదు. కాని నాకు ఏ మతాలు, రాజకీయాలు, పార్టీల జ్ఞానం కాని ఆసక్తి కాని లేదు. నాటి పంచాయతీ ఎన్నికల్లో దగ్గుబాటి చౌదరిగారు ప్రెసిడెంటు అభ్యర్థిగా చెంచురామయ్య, రామానాయుడు గార్ల మద్దతుతో నిలబడ్డం జరిగింది. అప్పుడు యాదృచ్ఛికంగా ఎప్పుడూ లేని ఉత్సాహంతో నేను నాటి

ఎన్నికల సమయంలో చురుగ్గా పాల్గొన్నాను. చెంచురామయ్య గారి ఇంటి దగ్గర, నాయుడు గారి ఇంటి దగ్గర జనం గుమికూడినప్పుడు నేనూ వాళ్ళల్లో ఒకడిగా ఉండి చెంచురామయ్య గారి దృష్టిలో పడ్డాను.

నాటి ఎన్నికల్లో యార్లగడ్డ లక్ష్మీనారాయణ గారు (చెంచురామయ్య గారి మేనల్లుడు) చౌదరిగారికి ప్రత్యర్థి. ఆయన 500 ఓట్లు (ఖచ్చితమైన సంఖ్య గుర్తులేదు) ఆధిక్యంతో గెలిచారు. ఇంత స్పష్టంగా ఎలా చెప్పగల్గుతున్నానంటే అర్ధరాత్రి కౌంటింగ్ పూర్తయ్యేదాకా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నేను వున్నాను కాబట్టి. ఆ ఫలితం తెలుసుకొని పరుగునవచ్చి చెంచురామయ్య గారికి పదిమందిలో ఒకడిగా చెప్పడం, ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగే సమయంలో చెంచురామయ్య గారి వెంట నేనుండడం వల్ల ఆయన దృష్టిలో నేను 'అస్మదీయుడి' గా మిగిలిపోయాను/గుర్తిండిపోయాను. మరో ఆశ్చర్యకర విషయం ఏమంటే రాజకీయాలంటే ఏమిటో తెలియకుండానే చౌదరిగారు గెలుస్తారని ఆరోజుల్లోనే ఇద్దరు వ్యక్తులతో మాకు సన్నిహితులైన ప్రత్యర్థి వర్గం వారితో ఐదేసి వందలు పందెం కాసి అందులో నెగ్గాను. అది నాకు ఒక వింత అనుభూతి. నా సిక్త్ సెన్స్ మీద నాకున్న నమ్మకం అటువంటిది.

ఆ తరువాత 1982 మార్చిలో శ్రీ యన్.టి.రామారావు తెలుగుదేశం పార్టీ ప్రకటన వచ్చే వరకు చెంచురామయ్య గారితో నాకు అప్పుడప్పుడు నేను తిమ్మసముద్రం నుంచి కారంచేడు వచ్చినప్పుడు అవీ-ఇవీ ఏదో మాటలు కొనసాగుతూ ఉండేవి. ఎప్పుడైతే తెలుగుదేశం పార్టీ ప్రకటన వచ్చిందో దాంతో ఆయన వద్ద చొరవ పెరిగింది.



స్వర్గీయ నీలిమోహన్

దానిక్కారణం ఇది. 1982 మే నెలలో రామారావు గారి జన్మదినమైన 28వ తేదీనాడు తిరుపతిలో మహానాడు కార్యక్రమం ఖరారైంది.దానికి కారంచేడు నుండి చెంచురామయ్య గారితో కలసి తిరుపతి వెళ్ళినవాళ్ళం ఇద్దరం మాత్రమే. మిత్రులు జాగర్లమూడి పూర్ణ (రోశయ్యగారి పూర్ణ అంటారు) నేను, విజయవాడ నుంచి సీతారామయ్య గారు అనే చెంచురామయ్య గారికి తెలిసిన వ్యక్తి తెల్లని అంబాసిడర్ కారుతో కారంచేడు రాగానే అదే కారులో నేను, పూర్ణ తిరుపతి వెళ్ళడం జరిగింది. 27 సాయంత్రం బయలు దేరాం.

ఆ వెళ్ళేటప్పుడు చెంచురామయ్య గారు ఒంగోలు దాటిన దగ్గర నుండి తిరుపతి వెళ్ళే వరకు తెలుగుదేశానికి మహానాడుకి దారి పొడవునా అన్ని గ్రామాల్లో కనిపిస్తున్న స్పందన చూచి (జెండాల రూపంలో) తప్పకుండా పార్టీ అధికారంలోకి వస్తుందని ఊహించగలిగారు. ఆయన రాజకీయ పరిణితి అటువంటిది. కాకపోతే ఆయన అందరికీ చనువు ఇచ్చేవాడు కాదు కాబట్టి కొందరికి ఆయనంటే వ్యతిరేకభావం ఉండేది. అది మానవ నైజం. తప్పదు మరి. లోకంలో ఎవరైనా అంతేకదా! నమ్మిన, నమ్ముకున్న వాళ్ళనే కదా చేరదీసేది. భగవంతుడు కూడా అంతే కదా. అందుకే ఆయన్ని ఆశ్రిత పక్షపాతి, ఆశ్రిత వత్సలుడు అంటారు.

యన్.టి.రామారావు గారి జన్మదిన సందర్భంగా తిరుపతిలో జరగబోతున్న మహానాడుకి దారిపొడవునా అన్ని గ్రామాల్లో, పట్టణాల్లో మాకు నాడు కనిపించిన జాతర వాతావరణం కనువిందు చేసింది. 28 ఉదయం తిరుపతి చేరుకొని స్టేషను దగ్గర ఉన్న నేటి పాత భీమాస్ డీలక్స్‌లో దిగడం జరిగింది. అక్కడ మా మిత్రుడు వెంకటేశ్వరరావు గారు, రామోజీరావు గారి అబ్బాయి కిరణ్ (అనుకుంటా) కూడా ఉన్నారు. కాలకృత్యాల కార్యక్రమం పూర్తి చేసుకొని 9 గం॥ ప్రాంత్రంలో తిరుపతిలో ఏదో ఒక ఆడిటోరియం లాంటి ప్రదేశం (బాలాజీ భవన్ అనుకుంటా) లో రామారావు గారితో కార్యకర్తల సమావేశం లాంటిది జరిగింది. నేను కూడా చెంచురామయ్య గారితోటే కారులో వెళ్ళి ఆ వేదిక మీద బంగారు వన్నె శిల్కు చొక్కాతో తెల్లటి పంచెతో మిలమిలా మెరుస్తున్న వర్చస్సు ఉట్టిపడుతూ బాశాపట్ట వేసుకొని కూర్చున్న రామారావు గారి వెనకాల కాస్త దగ్గరిగానే

కూర్చున్నట్లు గుర్తు.

రామారావు గారి మీద అభిమానం, చెంచురామయ్య గారిచ్చిన చొరవతోనే అటువంటి అవకాశం నాకు దక్కింది. అప్పట్లో నాకు రాజకీయాలంటే తెలియదు. తెలుసుకుందామన్న కోరిక అంతకంటే లేదు. నా ఉద్యోగం, చదువు తప్ప మరో ప్రపంచం పట్టేది కాదు. కాని రామారావు గారు మాత్రం కారణ జన్ములన్న బలమైన నమ్మకం బాగా ఉంది. అందుకే అంత ఇదిగా ఆనాటి కార్యక్రమంలో ముందుకూర్చోడానికి వెంపర్లాడాను. అందరూ అనుకున్నట్లే రామారావు గారు ఆంధ్రరాష్ట్రంలో ప్రతి హృదయానికి రాజకీయ చైతన్యాన్ని అందించినట్లు మాకా ఉత్సాహాన్ని కలిగించారు. ఆ ఉత్సాహంతోనే రామారావుగారు అధికారం లోకి వస్తారని పార్టీ పెట్టిన కొత్తలోనే తిమ్మసముద్రంలో మా మిత్రలతో ఢంకా బజాయించి వాదించడం జరిగింది.

భగవంతుని దయవల్ల ఆంధ్రరాష్ట్ర ప్రజల దృష్టిలో కుల, మత, జాతి, వయస్సు, ప్రాంతాలకతీతంగా భగవంతుడిగా ఆరాధింపబడ్డ / భావింపబడ్డ రామారావు గారురికార్డు సృష్టించి కాంగ్రెస్‌ను ఓడించి తెలుగు దేశం పార్టీని గెలిపించుకొని 1983లో అధికారాన్ని చేపట్టారు. ఇది అందరికీ తెలిసిన విషయమే. ఇక మహానాడు సాయంత్రం తిరుచానూరు రోడ్డులో బహిరంగవేదిక దగ్గరికి చెంచురామయ్య గారితోనే కారులో వెళ్లడం జరిగింది. సంచలనాత్మకమైన ప్రజా హృదయ చైతన్య పూరితమైన రామారావు గారి కళాత్మకము, అభినయాత్మకము అయిన భాషా పటిమతో నాటి మహానాడుకు హాజరయిన ప్రతి ఒక్కరి అనుభూతిని చెప్పడం అనుభూతిని పొందిన వారికే సాధ్యం కాదు. ఇక ఇతరులు ఎలా చెప్పగలరు.

భవభూతిమహాకవి 'ఉత్తరామ చరిత్ర' నాటకంలో చెప్పినట్లు 'తే హి నో దివసాః గతాః' అంటే గడిచిన ఆ రోజులు మరలా తిరిగిరావు కదా ప్రాచీనాంధ్ర రాజకీయ చరిత్రలో కృష్ణదేవరాయల స్వర్ణయుగం, ఆంధ్ర సాహిత్య చరిత్రలో ప్రబంధయుగం, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 1955–1970 మధ్య కాలం లాంటి మధురానుభూతిలా తెలుగు ప్రజలకు తిరుపతిలో మెదటగా జరిగిన తెలుగుదేశం మహానడు కార్యక్రమం మరపురాని మధురస్వప్నంలా మిగిలిపోతుంది. పల్లె పల్లెలో ప్రతి గుండెలో కొలువున్న ఆ అందాల రాముణ్ణి చూడ్డానికి ఆంధ్రదేశం

## ఎప్పడూ పాజిటివ్‌గా ఆలోచించేవారు

చెంచురామయ్య గారు నాకు 1944 నుండి నాకు బాగా తెలుసు నాకు బంధువుకూడ కావడం వల్ల ఆయన ఎప్పడు ఒంగోలు పనిమీద వచ్చిన మా ఇంటికి తప్పా ఎవరి ఇంటికి వెళ్ళే వారు కాదు మా కుటుంబ సభ్యులతో ఎంతో స్వతంత్రంగా ఉండేవారు. సాధు స్వభావి. ఒకరికి అపకారం చేద్దామనే మనసత్వం కాదు. ఆర్థికలావాదేవీలలో చాలా నికచ్చతంగా, నిజాయితీగా ఉండేవారు. డబ్బుకోసం ఆరాటంపకుండా ఉండదానితో తృప్తిగా జీవించే మనసత్వం ఎవరిని ద్వేషించేవారు కాదు. ఎప్పడు పాజిటీవ్‌గా ఆలోచించేవారు.

Success with out positive Thinking is called luck

Success with positive thinking is called achivement

be allways an achiver

ఈ సామెతను నమ్మినవారు చెంచురామయ్య. ఎదుటివారు తప్పు చేసిన క్షమించి మరచిపోవటం ఆయనలో ఉత్తమోత్తమ గుణం. దురుదేశంతో ఇతరులు ఎవరైన అతని పై విమర్శలు చేసిన మౌనంగా ఉండటమే తప్ప ఏనాడో ప్రతి విమర్శలు చేసిన సందర్భాలు లేవు. ఆర్థికంగా తన అవసరాలకు మించి ఉన్నప్పటికి ఆడంబ్బరాలకు పోయేవారుకాదు.

" నాకు మాత్రం కోపం రాదా? వస్తుంది. కాని కోపాని అణుచుకుంటాను. ఆప్రయత్నంలోనే విజయం పొందుతాను. అదే నా జీవిత సాపల్య రహస్యం" అని చెప్పే గాంధీ మాటలను పూర్తిగా నమ్మినవారు చెంచురామయ్య " ఒక మనిషి మంచివాడో, చెడ్డవాడో తెలుసుకోవాలంటే ఒక సారి అతనికి అధికారం ఇచ్చి చూడాలి" లార్డ్ మోకాలే.

వాళ్ళ వియ్యంకులు రాష్ట్రనికి ముఖ్యమంత్రి అయిన కూడా చెంచురామయ్య ఒక సామాన్య జీవితాన్నే గడిపానవాడే కాని ఆయన ఏనాడు అధికార దర్పన్ని ప్రదర్శంచలేదు.



**పాటిబండ్ల గోపాలస్వామి**

**ఫౌండర్ చైర్మన్ పి.డి.సి.సి. బ్యాంక్ ఒంగోలు**



కళాశాలను సందర్శించిన అప్పటి ముఖ్యమంత్రి
కీ॥శే॥ ఎన్.టి.రామారావు

నలువైపుల నుంచి ప్రజానీకం ఎన్నో వాహనాల్లో స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో సునామిలా తరలివచ్చారు. ఆయన చెప్పిన అద్భుత ఉపన్యాసం ఆంగికంగా, వాచికంగా అందర్నీ అలరించింది. ఆయన పల్లె పల్లె చైతన్య రథంపై తిరుగుతున్న సమయంలో వయసు హోదాలు మరచి పిల్లా జల్లా ముసలి ముతకా అందరూ ఆయన వాహనం వెంట పరుగెత్తుతుంటే అదో అద్భుత శకంలా ఆంధ్ర చరిత్రలో మిగిలిపోయే దృశ్యకావ్యం. అలా పసిపిల్లాడిలా పరుగెత్తిన అభిమానుల్లో ఒకడిగా రోజులు గుర్తుకు తెచ్చుకుంటుంటే అన్ని రంగాల్లోను విలువలు క్షీణించి నేడు మన రాష్ట్రము రాష్ట్ర ప్రజలు 'క్షీణయుగంలో' బ్రతుకుతున్నామన్న భావన హృదయాన్ని కలచివేస్తుంటుంది.

ఇదంతా ఎందుకు చెప్పవలసి వచ్చిందంటే చెంచురామయ్య గారి ఆశ్రిత పక్షపాతబుద్ధిని చెప్పడానికి. తన వద్దకు వచ్చిన వ్యక్తిని ఆయన మొదటసారి అంత తేలిగ్గా నమ్మరు. ఎందుకొస్తున్నాడు. ఆ వచ్చిన వ్యక్తి ఆలోచన ఏమిటి? అని గమనిస్తారు. రామాయణంలో మొదట సారిగా తన వద్దకు వచ్చిన ఆంజనేయుణ్ణి, రాముడు నమ్మలేదు. సీత నమ్మలేదు. రావణుడు తమ్ముడువిభీషణుడి విషయం లోనూ అంతే. అంటే మనవద్దకు ఎవరన్నా కొత్త వ్యక్తులు వచ్చినప్పుడు ఎందు కొస్తున్నారని తెలుసుకోవాలి పంచతంత్రం లాంటి నీతి శాస్త్రగ్రంధాల్లో కూడా కరటక – దమన కుల పాత్రల విషయంలో ఈ ప్రస్తావన వుంది. చెంచురామయ్య గారు ఇలాంటి గ్రంధాలేవీ చదవలేదు. అయినా సహజాతంగా వచ్చిన లోకజ్ఞత, తత్త్వపరిశీలనా పటిమ ఆయన మనస్తత్వ పరిశీలనా ప్రావీణ్యాన్ని పట్టి చూపిస్తాయి. వచ్చిన వ్యక్తి అస్మదీయుడన్న భావన ఏర్పడ్డాక అతనికి ఆశ్రయమిస్తాడు. ఆపదల్లో ఆదుకుంటాడు. అదీ ఆయన స్వభావం. వారి ఇంటి పనుల్లో నిమగ్నమైన అన్ని కులాలవారిని అడిగితే అదేమాట చెబుతారు.

నేను అర్థం చేసుకున్న నాకు తెలిసిన చెంచురామయ్య గారి తత్త్వం అది. ఆయన ఎట్టి పరిస్థితుల్లోను తన ఠీవికి, స్థాయికి, మాటకి, దర్పానికి, చిన్నతనం రానివ్వని రాజీలేని వ్యక్తి. ఎంతటి గొప్ప వ్యక్తుల సమక్షంలోనైనా వేషధారణలోను, మాట తీరులోను హుందాతనం ప్రదర్శించేవాడు. అందుకు చిన్న ఉదాహరణ డాక్టరు గారి వివాహ రిసెప్షను లో నేను చెంచురామయ్య గారి నిండుదనాన్ని ప్రత్యక్షంగా గమనించడం జరిగింది. మద్రాసులో 1979 మే నెల 9వ తేదీ సాయంత్రం మౌంటు రోడ్డులోని రాజరాజేశ్వరీ కళ్యాణ మండపం అనుకుంటాను అందులో వివాహం రిసెప్షను జరిగాయి. ఆ సందర్భంలో సినీ రంగ ప్రముఖులు ఒక్కొక్కరు వస్తుంటే రామారావు గారు అలవాటు ప్రకారం పచ్చని పంచె అంచును జేబులో వేసి తన ప్రక్కనే తనలాగే హుందాగా నిలబడి వున్న చెంచురామయ్య గారిని వస్తున్న ప్రముఖులకు మా బావగారు అని పరిచయం చేస్తున్న వేళ పెళ్ళి కొడుకు తండ్రిగా చెంచురామయ్య గారి ముఖంలో నాడు నాకు కనిపించిన హుందాతనం, రాజసం, దర్పం మరచిపోలేనివి. ఈ విషయాన్నే అప్పుడప్పుడు సరదాగా డాక్టరు గారితో అంటుంటాను.

ఈ విధంగా రామారావు గారు అధికారంలోకి వచ్చాక మా డాక్టరు గారు వైద్య ఆరోగ్య శాఖామంత్రిగా బాధ్యతలు చేపట్టాక చెంచురామయ్య గారింటికి రాకపోకలు ఎక్కువయ్యాయి. నాకు తెలిసి చెంచురామయ్య గారు డాక్టరు గారి రాజకీయ, అధికార వ్యవహారాల్లో జోక్యం చేసుకునేవారు అని అనుకోను. ఎందుకంటే ఒక సందర్భంలో నాతో ఆయన అన్న మాటల్ని బట్టి నేనలా అనుకుంటున్నాను. నీ స్నేహితుడికి నువ్వన్నా చెప్పు పనికొచ్చేవాళ్ళెవ్వరో పనికి రానివాళ్ళెవ్వరో తెలియడం లేదు. నాలుగు ఓట్లు వేయించే పలుకుబడి గలవాళ్ళను మాత్రమే మనం దగ్గరకి తీయాలి అని నాతో అనగానే అమ్మో నావల్ల కాదండి. నాకు భయం అని అన్నాను. అలా చెంచురామయ్య గారితో కారంచేడు గ్రామంలో నాకు ఒక ప్రత్యేక

చొరవ ఉండేది. ఆ చొరవ తిరుపతి మహానాడు తర్వాత ఏర్పడినదే. అది ఏ స్థాయి దాకా వెళ్ళిందీ అంటే నేను తిమ్మసముద్రంనుంచి కారంచేడు వచ్చినప్పుడు మా డాక్టరు గారు ఉన్నా లేకపోయినా నేను తప్పకుండా వాళ్ళింటికి వెళ్తుంటే మా మిత్రులు కొందరు సరదాగా ఎందుకురా ఎప్పుడూ ఆ ఇంటి చుట్టూ తిరుగుతావు అనే వరకు వెళ్ళింది. అంతటి ఆత్మీయత ఆ ఇంటితో నాకు ఉన్నదన్న సంగతి మా గ్రామంలో చాలామందికి తెలుసు.

మా గ్రామ ప్రజలకు నేను డాక్టరు గారి క్లాసుమేటును కావడం వల్లనే ఆ చొరవుందని అనుకునేవారు. కాని నిజం చెప్పాలంటే మా డాక్టరు గారితో కలసి చదువుకున్న స్నేహితుల్లో ఆనాడు ఏ మాత్రం చొరవ లేని వ్యక్తిని నేనే. కాని ఎందుకోకాని ఆయనంటే నాకెప్పుడూ ఆయన స్వభావరీత్యా కాని పెద్ద కుటుంబం నుంచివచ్చిన వ్యక్తి అని గాని ఏదో ఒక తెలియని అభిమానం, గౌరవం ఉండేవి. అందుకే యస్.యస్.యల్.సి. లో మేం 30 మంది ఉన్నా వారి వివాహానికి మాత్రం మద్రాసు నేను, ఎవరో ఒకరు మాత్రమే (యార్లగడ్డ హనుమంతు అనుకుంటా) వెళ్ళినట్టు గుర్తు. ఆ అభిమానం గౌరవభావం వల్లనే ఆయన స్వభావానికి తగ్గ పేరు గల నా మొదటి రచన "శ్వేత కపోతాన్ని ఆయనకి అంకిత మివ్వడం జరిగింది. (1987).

అహేతుః పక్షపాతోయః తస్యనాస్తి ప్రతిక్రియా (భవభూతి) (ప్రయోజనాపేక్ష లేని స్నేహం పటిష్టంగా ఉంటుందని అర్థం) మా డాక్టరుగారితో నేడున్న చొరవ నాకు 1996 ఆగస్టు సంక్షోభం సమయంలో ఉండి ఉంటే ఆయన రాజకీయ జీవితం మరోలా ఉండేదేమో అని నాకు అప్పుడప్పుడూ అనిపిస్తుంది. ఇక దాతృత్వం లాంటి విషయాలకు వస్తే చెంచురామయ్య గారిమీద మా గ్రామ ప్రజలకు అంత అనుకూలమైన అభిప్రాయం ఉండేది కాదు. దానిక్కారణం వారు కాలేజీలు ఇంకొల్లులో పెట్టారు కాని మనవూరికి ఏం చేశారు అన అనుకోవడమే. కాని నా ఉద్దేశం ప్రకారం దానికి ఒక కారణం ఉంది. అప్పటికే మా వూళ్లో రంగనాయకులు చౌదరిగారు విద్యాసంస్థలు పెట్టడం, డాక్టరు గారు పర్చూరు నియోజకవర్గానికి ప్రాతినిద్యం వహించడం లాంటి కారణాలతో చెంచురామయ్య గారు అలా చేసివుంటారే అని నాకనిపించింది. ఎందుకంటే ఇంకొల్లు ప్రాంత ప్రజలు ఉన్నత చదువులకు చీరాల, ఒంగోలు, చిలకలూరిపేట, గుంటూరు పట్టణాలకు వెళ్ళవలసి వచ్చేది. అందువల్లే బహుశా ఆయన అలా చేసి వుంటారు అని నా అభిప్రాయం. ఏదో ఒక సందర్భంలో చెంచురామయ్య గారు ప్రస్తావికంగా నాతో అన్నట్లు గుర్తు. అందువల్ల కొంత విశాల దృష్టితో ఆలోచిస్తే మా గ్రామ ప్రజలకు అలాంటి అభిప్రాయం ఏర్పడి వుండేదేమో.

చివరగా 1980 దశకంలో మా గ్రామంలో జరిగిన దురదృష్టకర దుస్సంఘటన గ్రామ చరిత్రకే మాయని మచ్చలా మిగిలిపోతుంది. అర్ధాంతరంగా, ఆకస్మికంగా, అనంకల్పితంగా క్షణికావేశంలో జరిగిన ఒక ఉన్మాదపు సంఘటనతో 'అన్న'ల అనుమానానికి ఆగ్రహానికి గురై అన్నెం పున్నెం ఎరగని ఓ అమాయకుడు చెంచురామయ్య గారు ఆత్మబలిదానం చెయ్యడం జరిగింది. నిజానికి ఇదే అభిప్రాయం మా గ్రామ ప్రజలందరికీ ఉన్నదనే నా ఉద్దేశ్యం. ఎందుకంటే చెంచురామయ్య గారిది ఏనాడు క్రిమినల్ తత్త్వం కాదు. తనేమిటో, తన వ్యాపారాలేమిటో తన కుటుంబమేమిటో తప్ప మరో ఆలోచన ఎప్పుడూ ఉండేది కాదు. నాకు తెలిసి ఆయన ఇంటిలో ఇప్పటికీ దళితులే ఇంటి పనుల్లో సహకరిస్తుంటారు. గ్రామంలో చాలా దళిత కుటుంబాలతో ఆయనకి సత్సంబంధాలున్నాయి. నేను పైన పేర్కొన్న మా గ్రామ పంచాయతీ ఎన్నికలప్పుడు వారి వెంట ఓట్లు అడగడానికి దళితవాడకు వెళ్ళినప్పుడు వారు పలకరించిన తీరులో నేను ఆ విషయాన్ని అర్థం చేసుకున్నాను. ఈ విషయం మా గ్రామ ప్రజలందరికీ తెలుసు. అందుకే చెంచురామయ్య గారి సంతాపసభ రోజు మా వూరి గ్రంథాలయం వద్ద వేదికమీద వారి గురించి నేను ఆనాడు రాసిన విషాదకవిత చదవలేక కన్నీళ్ల పర్యంతమై మధ్యలోనే విరమించడం జరిగింది. వందమంది నేరస్థులు తప్పించుకున్నా ఫర్వాలేదు కాని ఒక నిర్దోషికి శిక్షపడకూడదంటారు. న్యాయ శాస్త్ర నిపుణులు. కాని విధి వ్రాతను ఎవరూ తప్పించలేరు. అందుకే నా దృష్టిలో మా గ్రామ దురదృష్టం కొద్దీ జరిగిన దుస్సంఘటన కారణంగా ఓ నిర్దోషి గ్రామంకోసం తన ప్రాణాన్ని అసంకల్పితంగా త్యాగం చెయ్యడం జరిగింది. అందుకే కావాలని చేసినా లేదా తనకు తెలియకుండానే జరిగినప్పటికీ తన ప్రాణ త్యాగంతో మా దగ్గుబాటి చెంచురామయ్యగారు విశాల హృదయంతో, పరిపక్వమైన నిష్పాక్షిక బుద్ధితో ఆలోచించే మా గ్రామ ప్రజల దృష్టిలో ఓ త్యాగమూర్తిగా చిరంజీవిగా మిగిలిపోతారు. అందుకే పెద్దలన్నారు.

"త్యాగేనైకే అమృతత్వమానశుః"

(సనత్సుజాతీయం శంకరభాష్యం - ప్రథమాధ్యాయం - 20)

త్యాగం వల్లనే ఎవరైనా శాశ్వతంగా ఉంటారని ఉద్దేశం.

ఇట్లు

అంతేవాసి

డా॥ **తాళ్లూరి ఆంజనేయులు**

కారంచేడు.

ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు పాఠకుల కోసం....

ఇంటర్నెట్‌లో గుండ్లకమ్మ

సామాజిక రాజకీయ మాస పత్రిక

"గుండ్లకమ్మ" సామాజిక రాజకీయ మాస పత్రిక
అత్యధిక సర్క్యులేషన్ కలిగి మల్టీకలర్‌తో
గ్రామీణ ప్రాంతం నుండి వెలువడుతూ
పాఠకుల విశేష ఆదరాభిమానాలు పొందుచున్నది.

**www.gundlakamma.com**

క్లిక్ చేయండి.... స్థానిక, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ
వార్తా విశేషాలు ఫోటోలు మీముందు ప్రత్యక్షం.






**సందిరెడ్డి కొండలరావు**

ఎడిటర్ & పబ్లిషర్.....
అఖిల్ పబ్లికేషన్స్
**కాకానిపాలెం, అద్దంకి.**
**ప్రకాశంజిల్లా, ఆంధ్రప్రదేశ్.**
**ఫోన్ : 9848559566.**
e-mail :
gundlakamma@yahoo.com
gundlakammas@gmail.com